నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 28 ఏప్రిల్ 2024
పేజీలు 16

# తెదేపాలోనే కెఇ. ప్రభాకర్

- టీకప్పులో తుఫానులా తేలిపోయిన వ్యవహారం
- కుమారుడు రుద్రఫణితో కలిసి చంద్రబాబుతో సమావేశం
- పార్టీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపు ఇస్తామన్న అధిష్టానం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ వ్యవహారం టీ కప్పులో తుఫాన్‌లా తేలిపోయింది. తాజా ఎన్నికల్లో తెదేపా కర్నూలు పార్లమెంట్ టికెట్ ఆశించారు కెఇ ప్రభాకర్. అది కాకపోతే మిగతా 2లో



కుమారుడు రుద్రాఫణితో తెదేపా అధినేత చంద్రబాబును కలిసిన కె.ఇ ప్రభాకర్

## వైకాపా మేనిఫెస్టోలో
# కర్నూలు న్యాయ రాజధాని

- హైకోర్టు బెంచ్ ఇస్తామంటున్న తెదేపా
- జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం శంకుస్థాపన రోజున ప్రస్తావించిన సిఎం జగన్



జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సిఎం జగన్ (ఫైల్‌ఫోటో)




**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** మూడు రాజధానుల అంశాన్ని చట్టం చేసి వెనక్కు తీసుకున్న అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు ఈ అంశాన్ని తన మేనిఫెస్టోలో చేర్చింది. శనివారం వైకాపా మేనిఫెస్టోను ప్రకటించిన వైకాపా అధ్యక్షుడు, సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా మూడు రాజధానుల అంశాన్ని మళ్లీ తెరమీదకు తెచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ నుండి పరిపాలన ప్రారంభిస్తామంటూ మేనిఫెస్టోలో చేర్చిన వైకాపా శాసన రాజధానిగా అమరావతి, న్యాయరాజధానిగా కర్నూలును అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు కర్నూలులో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి న్యాయరాజధాని అంశాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో న్యాయవిభాగాలన్నీ కర్నూలుకు వస్తాయని స్పష్టంగా చెప్పారు. అద్భుతమైన హైకోర్టు భవనాలు కూడా జగన్నాధగట్టుపై నిర్మిస్తామని చెప్పారు. ఇప్పుడు ఈ అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత మిగతా 2లో

## పేదలకు,మహిళలకు
# రెట్టింపు 'సంక్షేమం'

- చేనేతల్లోఆనందం..మహిళాలోకం మహధానందం
- స్కిల్ డెవలప్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు
- పరిశ్రమల ఏర్పాటుకు సంసిద్ధం పలికిన జగనన్న
- కాపు,ఈబిసి నేస్తంతో ఊరట
- కళ్యాణమస్తు,షాదికానుక కొనసాగింపు
- అమ్మబడి,రైతు భరోసా పెంపు
- అమలు పరిచే హామీలు అందించడం మా ప్రభుత్వ లక్ష్యం
- బాబు సూపర్ సిక్స్ అమలు కాని హామీలు..బుట్టా



విలేఖర్లతో మాట్లాడుతున్న బుట్టా

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జగనన్న ఎన్నికల మేనిఫెస్టో పేదల సంక్షేమం, మహిళా సాధికారను రెట్టింపు చేసి రూపొందించారని దీంతో పేదలు ఆనందం వ్యక్తం చెయ్యగా మహిళాలోకం మహదానందాన్ని పొందుతుందని, నేతన్న నేస్తం అమలు కూడా 24 వేల నుండి 48 వేలకు పెంచడంతో చేనేత బిడ్డగా వారి కష్టాలు తెలసిన వ్యక్తిగా జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. శనివారం తన క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఏది అమలుకు నోచుకోని హామీలు ఇవ్వదన్నది రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ప్రజలకు జగనన్నపై ఉన్న నమ్మకం అలాంటిదని.. అందకు మరింత మేలు చేసే సంక్షేమం అందించడం జరిగిందన్నారు. పెన్షన్ 3000 నుండి 3, 500 రూపాయలకు పెంచి రెండు విడతలుగా పెంచిన పెంక్షన్ 250 రూపాయలకు పెంచే సమయాన్ని కూడా తెలిపారన్నారు. నియోజకవర్గానికి ఒక స్కిల్ డెవలప్ మెంట్ కళాశాలలు ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్గో అవకాశాలు వస్తాయన్నారు. ఎమ్మిగనూరులో కూడా చిన్న తరమా పరిశ్రమలు పెట్టుకోవడానికి జగనన్న మేనిఫెస్టో ఉపయోగ పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. అమ్మ ఒడి 15 వేల రూపాయల నుండి 17 వేలకు, రైతు భరోసా 13, 500 నుండి 16 వేలకు పెంచడం జరిగిందన్నారు. సకాలంలో పంట నష్టం అమలు పరచడం జరుగుతుందన్నారు. మిగతా 2లో

## వైసీపీ మరోసారి ప్రజలను
# మోసం చేయాలని చూస్తోంది..

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైసీపీ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో జరిగిన ఎస్‌పి-95 గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి-95 గ్రూప్ సభ్యులు రానున్న ఎన్నికల్లో టీజీ భరత్‌కు మద్ధతు తెలుపుతామని ప్రకటించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడారు. గత ఎన్నికల్లో ముస్లిం, క్రిస్టియన్ అని కుల, మతాల పేర్లు చెప్పి గెలిచిన వైసీపీ మరోసారి అదే దారిలో గెలవాలని చూస్తోందన్నారు. అయితే ఈ ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు వైసీపీని నమేమ మిగతా 2లో




సమావేశంలో మాట్లాడుతున్న టీజీ భరత్

## పోలింగ్ సిబ్బందికి సంబంధించి
# రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి జి.సృజన



2లో

శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

## స్ట్రాంగ్ రూంలు,ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో
# జాగ్రత్తలు తీసుకోవాలి

- కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



2లో

స్ట్రాంగ్ రూం గదులను పరిశీలిస్తున్న దృశ్యం

# వైకాపా మేనిఫెస్టోలో కర్నూలు న్యాయరాజధాని

(మొదటి పేజీ తరువాయి)

మూడు రాజధానుల విషయాన్ని వైకాపా తెరమీదకు తెచ్చింది. అందులో కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాటు కూడా ఉంది. ఇందులో భాగంగా న్యాయ విభాగాలకు చెందిన కొన్ని కార్యాలయాలను కర్నూలుకు తరలించింది ప్రభుత్వం. అయితే, హైకోర్టు ఏర్పాటు మాత్రం జరగలేదు. దీనిపై అనేక వివాదాలు ఉండడంతో హైకోర్టు ఏర్పాటు సాధ్యమా? అసాధ్యమా? అన్నది కోటి టన్నుల ప్రశ్నగా మారిపోయింది.

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికి మూడు రాజధానుల అంశాన్ని ప్రస్తావించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వయంగా శాసనసభలో మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధానిగా, అమరావతికి శాసన రాజధానిగా, కర్నూలు న్యాయరాజధానిగా మారవచ్చంటూ ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పాటైన తొలి తెదేపా ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని గుంటూరు-విజయవాడ మధ్య అమరావతిలో నిర్మించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. తెదేపా ప్రభుత్వ పిలుపుతో రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా ఇచ్చారు. దీంతో తాత్కాలిక భవనాలు నిర్మించిన తెదేపా ప్రభుత్వం ఆదరాబాదరగా రాజధానిని హైదరాబాద్ నుండి అమరావతికి తరలించింది. పదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాద్‌ను వినియోగించుకోవచ్చంటూ విభజన చట్టంలో ఉన్నా దాన్ని తెదేపా ప్రభుత్వం పట్టించుకోలేదు. శ్రీభాగ్ ఒడంబడిక మేరకు కర్నూలులో రాజధాని లేదా హైకోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉన్నా అన్ని వ్యవస్థలు ఒకే చోట ఉంటేనే పరిపాలన సవ్యంగా సాగుతుందని ప్రకటించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రజలను చల్లబరచేందుకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తెదేపా ప్రభుత్వ గడువు ముగిసినా అది మాత్రం అమలులోకి రాలేదు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చాక అమరావతిలో పనులు ఆగిపోయాయి. సమైక్యాంధ్రలో అభివృద్ధి హైదరాబాద్‌కు పరిమితం కావడంతో విభజిత ఆంధ్రప్రదేశ్‌లోని ఒక్క ప్రాంతం కూడా అభివృద్ధికి నోచుకోలేదని, వికేంద్రీకరణతోనే అభివృద్ధి అన్ని ప్రాంతాలకు అందుతుందన్న వైకాపా మూడు రాజధానుల అంశాన్ని చర్చకు తీసుకువచ్చింది.

మూడు రాజధానుల అంశం అనేక నాటకీయ పరిణామాల మధ్య చట్టంగా మారింది. చట్టం చేసినా న్యాయవివాదాల కారణంగా దాన్ని అమలు చేయలేకపోయింది వైకాపా ప్రభుత్వం. అంతకు ముందు న్యాయరాజధాని ఏర్పాటులో భాగంగా లోకాయుక్త, మానసహక్కుల కమిషన్ కార్యాలయాలను హడావుడిగా కర్నూలుకు తరలించింది ప్రభుత్వం. యుద్ధ ప్రాతిపదికన కర్నూలులోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనాన్ని రెండు కార్యాలయాలకు కేటాయించిన ప్రభుత్వం తర్వాత తీరికగా లోకాయుక్త కార్యాలయాన్ని మాత్రం అద్దె భవనంలోకి మార్చింది. మానవ హక్కుల కమిషన్ కార్యాలయానికి ఒక అద్దె భవనాన్ని ఎంపిక చేసినా ఎన్నికల నేపథ్యంలో అతిధిగృహం అవసరం రావడంతో ఇటీవలే దాన్ని ఆ భవనంలోకి మార్చారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయాన్ని కూడా ఏడాది క్రితం తరలించింది. ఇక్కడకు తరలించిన కార్యాలయాలకు కనీస వసతులను కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించిందని, ఇక హైకోర్టు ఏర్పాటు అయ్యేదానా? అన్న ప్రశ్నలు వినిపించాయి ఇప్పటికీ వినిపిస్తున్నాయి.

కర్నూలులో హైకోర్టు ఏర్పాటు అంశం ఎవరి పరిధిలో ఉందన్న విషయంపై చాలా కాలం వివాదం నడిచింది. కేంద్రం దాన్ని అమలు చేయడం లేదంటూ రాష్ట్రం, అది తమ పరిధిలోకి రాదంటూ కేంద్రం మధ్య కొంత కాలం దోబూచులాట జరగింది. అయితే, హైకోర్టులో మూడు రాజధానుల అంశంపై తుది తీర్పు వెలువడుతుందన్న సంకేతాలు అందిన సమయంలో తాము ఈ చట్టాన్ని వాపసు తీసుకుంటున్నట్లు రాష్ట్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసి ఈ అంశానికి తెరవేసింది. మేనిఫెస్టోను బైబిల్, భగవద్గీత, ఖురాన్‌తో పోల్చే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో 99శాతం అమలు చేశామంటూ పదేపదే చెప్పుకోవడం అందరికీ తెలిసిందే. తాజా ఎన్నికల నేపథ్యంలో జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూడు రాజధానుల అంశాన్ని చేర్చారు. మరి ప్రజలు విశ్వసిస్తారా? లేదా? అన్నది జూన్ 3వ తేదీన తెలుతుంది.

# తెదేపాలోనే కెఇ ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

పత్తికొండ, ఆలూరు, డోన్ నియోజకవర్గాల్లో దేని నుండైనా పోటీ చేసేందుకు ఆసక్తి చూపించారు. కానీ, తెదేపా అధిష్టానం ససేమిరా అనడంతో తాను పార్టీ మారుతున్నట్లు సంకేతాలిచ్చారు. అధికార వైకాపాలో చేరబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఆలూరు నుండి మాజీ ఎమ్మెల్యే మసాల పద్మజ, వైకుంఠం మల్లికార్జున, కోట్ల హరిచక్రపాణిరెడ్డి తదితరులతో పాటు కెఇ ప్రభాకర్ కూడా వైకాపాలో చేరుతున్నారన్న సంకేతాలొచ్చాయి. కానీ, కెఇ ప్రభాకర్ మినహా మిగిలిన వారంతా వైకాపాలో చేరిపోయారు. తనకు కర్నూలు ఎంపి టికెట్ కేటాయిస్తామన్న ఖచ్చితమైన హామీ ఇస్తేనే తెదేపాను వీడి వైకాపాలో చేరతానంటూ ప్రభాకర్ పెట్టిన షరతు కారణంగానే ఆయన చేరిక ఆగిపోయినట్లు తెలిసింది. బేషరతుగా పార్టీలో చేరాలని వైకాపా అధిష్టానం సూచించడంతో ఆయన దానికి నిరాకరించారన్న లీకులు వచ్చాయి. అంతకు ముందే కర్నూలు పార్లమెంట్ స్థానానికి వైకాపా అభ్యర్థిగా బివై రామయ్యను ప్రకటించడంతో మార్పులు చేయడం సాధ్యం కాదని వైకాపా కుండబద్దలు కొట్టడంతో ఆయన తెదేపాలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా తన కుమారుడు కెఇ రుద్రఫణితో కలిసి శనివారం ఆయన తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కలిసారు. ఈ సందర్భంగా తాను తెదేపాలో కొనసాగుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చాక కెఇ ప్రభాకర్‌కు తగిన గుర్తింపు ఇస్తామని, అలాగే కెఇ ప్రభాకర్ వారసుడిగా కె ఇ రుద్రఫణికి రాజకీయ అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గతంలో మునిసిపల్ ఎన్నికల సమయంలోనూ కెఇ ప్రభాకర్ తెదేపాకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కర్నూలు మేయర్‌గా తన వారికి అవకాశం ఇవ్వాలని ప్రభాకర్ చేసిన డిమాండ్‌ను అధిష్టానం పట్టించుకోకపోవడంతో ఆయన రాజీనామా నాటకానికి తెర తీశారు. తన సోదరుడు కెఇ కృష్ణమూర్తి ఆనాటి తెదేపా ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్నా ఆయన తనదైన రాజకీయాన్ని ప్రదర్శించారు. పార్టీ వీడుతున్నట్లు ప్రకటించినా అనంతర పరిణామాల నేపథ్యంలో పార్టీలోనే కొనసాగారు. అ తర్వాత ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. నాన్నా పులి వచ్చే కథలోలాగా అయ్యింది కెఇ ప్రభాకర్ వ్యవహారశైలి. ఇప్పుడు మరోమారు అలాగే తనదైన శైలిని మరోమారు ప్రదర్శించారు కెఇ ప్రభాకర్. మరి ఇప్పుడు ఆయనకు ఎలాంటి పదవులు దక్కుతాయో చూడాలి

# పేదలకు, మహిళలకు రెట్టింపు 'సంక్షేమం'

(మొదటి పేజీ తరువాయి)

డ్వాక్రా మహిళల సున్నా వడ్డీని 3 లక్షల రూపాయల వరకు అమలు చేయ్యడం జరుగుతుందన్నారు. జగనన్న అన్ని అమలు చేసే సంకల్పం ఉన్న నేత కావున ప్రజలు కూడా జగనన్నకు పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారన్నారు. నవరత్నాలు - 0.2 బేసుగ్రా ఉందన్నారు. 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుఏనాడు ఇచ్చిన మాటమీద నిలవకున్నా మరోమారు సూపర్ సిక్స్ హామీలు అంటూ ఇచ్చిన హామీలు ఎన్నికల ఆరు నెలల ముందుకూడా అమలు చెయ్యలేక పోతారని దుయ్యబట్టారు.. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంఠప్ప పాల్గొన్నారు.

# వైసీపీ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిలో లేదన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారనా నరు. తాము 40ఏళ్లుగా కర్నూలు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే తనలాంటి సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీ.ఆదేప్ప, నాగరాజు, నివాసులు, ఎస్పీ-95గ్రూప్ సభ్యులు, టీడీపీ నగర ఎస్సీ సెల్ నాయకులు శివ, ఏసన్న, కర్ణ, దినేష్, మహిళా నాయకురాలు శారదమ్మ, నాయకులు విక్రమ్‌సింగ్, శ్రీధర్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి



ఆర్‌జీఎం గ్రూప్ కళాశాల స్ట్రాంగ్ రూంల రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు, కలెక్టర్ తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు-2024 కోసం ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూంలు, ఓట్ల లెక్కింపు, రిసెప్షన్ కేంద్రాల్లో జాగ్రత్తగా, పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలని నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్ళగడ్డ, నంద్యాల, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్‌కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేదికలు కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. శనివారం ఆర్‌జీఎం కళాశాల, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల శాంతిరాం ఫార్మశీ కళాశాలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు.సాధారణ, పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంలు, ఓట్ల లెక్కింపు, రిసెప్షన్ కేంద్రాల్లో పటిష్ట భద్రతలు తీసుకోవడంతో పాటు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకో వాలని సూచించారు. ఆర్‌జీఎం కళాశాలో నందికొట్కూరు, శ్రీశైలం పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలు, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ఆళ్ళగడ్డ, బనగానపల్లె, నంద్యాల పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు, శాంతి రాం ఫార్మసీ కళాశాలలో డోన్ పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీవోలు మల్లికార్జున్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, దాసులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘించిన వైసీపీపై చర్యలేవి..?

**-వైఎస్ఆర్ సీపీకి అనుకూలంగా వ్యవహరించిన అధికారులపై ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు**

**-శ్రీశైల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జరగబోను న్న ఎన్నికల నేపథ్యంలో శ్రీశైలంలో వైఎస్ ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణి రెడ్డి దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఎన్నికల ప్రచారం చేపడితే ఎందుకు చర్యలు చేపట్టలేదని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం శ్రీశైలంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. శ్రీశైల దేవస్థానం పరిధిలో ఏ రాజకీయ




పార్టీలు ప్రచారం చేపట్టిన దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘించకుండా చేపట్టాల్సి ఉంటుందన్నారు.గత కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పోస్టర్లు పార్టీ కండువాలపై బొమ్మలతో ఎన్నికల ప్రచారం చేపడితే అధికారులు అడ్డుకున్నారని,అయినప్పటికీ ఆయన ఎన్నికల ప్రచారం చేశారని ఎందుకు ప్రచార రథమును సీజ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో కొందరు దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్న ఎందుకు దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టలేదు అన్నారు. అధికారం శాశ్వతం కాదని ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే భవిష్యత్తు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దేవస్థానం ఈవో వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవస్థానం ఈవో,కొందరి అధికారులు,ఉద్యోగులపై ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం ధ్వంసం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో అక్రమంగా పట్టుకున్న కర్ణాటకమద్యం సెబ్ పోలీసులు ధ్వంసం చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సిఐ భాష, యస్ఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో 313 లీటర్లు ఇతర రాష్ట్రాలకు చెందినది, ఆంధ్రకు చెందిన 11లీటర్లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అలాగే అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకోవడంతో 109డిప్స్ఆఫ్ వర్జినల్‌చాయిస్ విస్కీ టెట్రాప్యాకెట్లును పట్టుకోవడం జరిగిందన్నారు.



# పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి



హాజరైన అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో సాఫ్ట్‌వేర్‌లో పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్‌తారీఖ్‌అలీల సమక్షంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ సిబ్బందిని కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి 120శాతం బఫర్‌తో సిబ్బందిని కేటాయించి, మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత పోలింగ్ సిబ్బందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లు ఇవ్వడంతోపాటు శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ జనరల్ అబ్జర్వర్లకు వివరించారు. పోలింగ్ నిర్వహణకు కేటాయించిన సిబ్బందిలో కొంతమంది మినహాయింపులు కోరుతూ దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వారికి మెడకిల్ క్యాంప్‌లను నిర్వహించి జెన్యూన్‌గా ఉన్న కేసులకు మినహాయింపు ఇచ్చిన తర్వాత 114 నుంచి 116శాతం బఫర్‌కు చేరుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అంగన్ వాడివర్కర్లను ఓపీఓలుగా నియమిస్తూ వారిని రిజర్వులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జేసీ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి శివ్‌నారాయణ్‌శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి శేషిరెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రామునాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, జిల్లా ఖజనా శాఖ అధికారి రామచంద్రరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, జిల్లా ఇన్ఫార్మాటిక్ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నగదు తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తాం


గోనెగండ్లలో వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ రామకృష్ణయ్య

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఒక ప్రాతం నుంచి మరో ప్రాతంకు ఉన్నతాధికారులు అనుమతి లేకుండా అధికమొత్తం లో నగదును వాహనాల్లో తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని గోనెగండ్ల సీఐ రామకృష్ణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్ల, గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర వాహనాలను తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని నగదు విషయంలో పరిమితులు విధించారన్నారు. ఎవరైన రూ.50వేలకు మించి తీసుకువెళ్లరాదన్నారు. అంతకంగా ఎక్కువ తీసుకువెలితే సంబందిత అధికారులు అనుమతి తప్పని సరి అని అన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల్లోనే ఉంటున్న బీవీనే గెలిపించండి

**ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు**


23వ వార్డులో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న మాజీ మంత్రి బీవీ.మెహన్‌రెడ్డి కుమారుడు ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డినే ఆశీర్వదించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ పట్టణ నాయకులు కోరారు. శనివారం వారు 23వ వార్డు మునెప్ప నగర్ లో వారు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయడానికి బీవీ కుటుంబం ఎలప్పుడు అండగా ఉంటుందన్నారు. మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన జయనాగశ్వర రెడ్డి ఆర్డీయస్ ప్రాజెక్టు, జీడీపీ ద్వారా పట్టణానికి తాగునీటి కొరకు 146 కోట్లతో ప్రాజెక్టు, ఇళ్లు లేనివారికి జీప్లస్ త్రి గృహాలు, వార్డుల్లో వాటర్ సిస్టమ్ ట్యాంక్ వంటి తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. మరోసారి సైకిల్ గుర్తుకు వేసి బీవీని ఆశీర్వదించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుందర్ రాజు, సోమల గూడూరు బాషా, దయసాగర్, కలీముల్లా, కటారి రాజేంద్ర, శిల్పి భాస్కర్, మహాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకండి- డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్


ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న పిడి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఎండ వేడిమిని దృష్టిలోపెట్టుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఉపాధి హామీ కూలీలు పని వేళలు పాటించాలని ప్రాజెక్ట్ డైరెక్టరు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మల్లెవేముల,గొట్లూరు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పని చేయుచున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 డిగ్రీల ఎండ వేడిమి ప్రస్తుతం ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం ఐదున్నర గంటలకు పనికి వచ్చి, 10 గంటలకు ఇంటికి వెళ్లాలని సూచించారు. చేసే పనుల్లో నాణ్యత లోపించకుండా చేయాలన్నారు నాణ్యతతో పని చేస్తే చేసిన పనికి 300కు పైగా వేతనం వస్తుందన్నారు. పనులలో నాణ్యతగా చేయాలని సూచించారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలు కూడా ఎండ వేడి కాకుండా కనీస అవసరాలను ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట ఏపీవో నిర్మల,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


మృతి చెందిన చక్రపాణి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో 40 వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన రామ్మోహన్,సుజాత దంపతుల ఏకైక కుమారుడు గండికోట చక్రపాణి (20) ప్రొద్దుటూరు లోనిఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్నాడు.సెలవు దినాలలో డ్రైవరు గా కూళికి వెళ్తూ తన చదువు కొనసాగిస్తున్నాడు.అందులో భాగంగా స్విఫ్ట్ కారులో ఆళ్ళగడ్డ కు బాడుగకు వెళ్ళి తిరిగి వస్తూ నగళ్లపాడు సమీపంలో వేగం అదుపుకాక డివైడర్‌ను ఢీకొని సుమారు 15 మీటర్ల దూరం గాల్లో ఎగిరి భవనాసి వంతెన లో పడిపోవడంతో చక్రపాణి అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ రూరల్ సిఐ హనుమంతు నాయక్,ఎస్ఐ రమణయ్య,టోల్ ప్లాజా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో కారును బయటకు తీసారు.సుమారు గంట పాటు శ్రమ పడి కారులోని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వివరించారు.

# ఇచ్చిన హామీలను నేరవేర్చిన నేత సీఎం జగన్


గోనెగండ్లలో ఓటర్లను అభ్యర్థిస్తున్న యువ నాయకుడు బుట్టా ప్రతుల్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గత ఎన్నికల ముందు పాదయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను తెలుసుకొని ఇచ్చిన ప్రతి హామీని నెరనేర్చిన నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని వైఎస్సార్సీపీ యువ నాయకుడు బుట్టా ప్రతుల్ అన్నారు. శనివారం మండల కేంద్రం గోనెగండ్లలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొట్టివీధి, ఒంటయ్యగేరి, అల్లబండ గేరి తదితర విధుల్లో ఇంటింటికీ తిరిగి పథకాల గుర్చి వివరించి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్య వంటి పథకాలకు శ్రీకారం చుట్టి విద్యార్థులకు చేయూత అందిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 99శాతం హామీలన్నీ నేరవేర్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. అమలు కాని హామీలను ఇస్తామన్నా టీడీపీ పార్టీని నమ్మిమోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బందెనవాజ్, మురళి నాయుడు, రవి కుమార్ నాయుడు, దొరబాబు,గోవింద్, తిక్కయ్యస్వామి, నాయుడు, ఉమాదనంద రెడ్డి, చికెన్ రాజా, గౌస్, రహిమాన్, నదిముల్లా, పద్మనాభం, మాబువలి, ఉసేన్ పటేల్, ఉరుకుంద, నూర్బాష తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం చేస్తున్న టిడిపికి బుద్ధి చెప్పండి


ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ,వైసీపీ అభ్యర్థులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఎన్నికల వేళ గ్రామాల్లోకి వచ్చి అసత్య ప్రచారం చేస్తున్న టిడిపికిఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి,నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిలు కోరారు.శనివారం చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండు,బత్తులవీధి,కోటగడ్డ వీధి,మైన్‌బజార్‌లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గడప గడపకు తిరుగుతూ అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసిన నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గంగుల నాని ,నంద్యాల పార్లమెంటరీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిల ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే సంక్షేమ పథకాలు ఇంటికి వస్తాయన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి,జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సీనియర్ నాయకుడు పత్తి నారాయణ జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసీపీ నాయకులు డాక్టర్ రమేష్ రెడ్డి,వైస్ ఎంపిపి రఫీ,ఉప సర్పంచ్ సోహెల్మం,డల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,వార్డు సభ్యులు బ్రాందిన్,పెయింటర్ షరీఫ్‌లు,జల్సా గౌస్,రమణ,గేట్లమాబు, సయ్యద్‌మోద్దీన్ ,కొండయ్య,ఖాదర్‌బాషా,షబ్బీర్,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ,బబ్లూ,సిద్దీక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫ్యాన్‌గాలి వీస్తుంది.. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**– 4వసారి ఎమ్మెల్యేగా గెలిపించండి – మీ ఆశీస్సులో మాకు శ్రీరామరక్ష**


వైకాపాలోకి చేరిన ఎంపిటిసి రమేష్, గుడిసె రామాంజినేయులు

**కోసిగి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గెలుపు గాలి వీస్తుందని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి అన్నారు. శనివారం కోసిగిలోని వందగల్లు, నేలకోసిగి, గౌడుగల్లు, జుమ్మలదిన్నె, కోల్‌మాన్‌పేట, ముగులదొడ్డి, చిర్తనకల్లు, యస్.కొట్టాల గ్రామాల్లో రోడ్‌షో పర్యటన చేపట్టారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే నాకు, ఎంపి బి.వై.రామయ్య ఫ్యాన్‌గుర్తుకు ఓట్లువేసి గెలపించాలన్నారు. మూడుసార్లు మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచానని 4వసారి మీ అశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బిసిలంటూ తెలుగుదేశం నాయకులు ఓట్లు అడగడానికి వస్తారు. బిసి కులానికి చెందిన దళవాయి రామయ్యకు గతంలో మోసం చేశారని ఇప్పుడు ఏ మొఖంపెట్టుకొని బిసిలను ఓట్లు అడుగుతారాని ఆయన అన్నారు.

**టిడిపి నుండి వైకాపాలోకి భారీగా చేరిక:** జంపాపురం, కోల్‌మాన్‌పేట, ముగులదొడ్డి గ్రామంలో భారీఎత్తున వైకాపా పార్టీలోకి చేరడం జరిగింది. జంపాపురం గ్రామంలో టిడిపి నుండి 35వాల్మీకి కుటుంబాలు పార్టీతీర్థం పుచ్చుకున్నారు. అలాగే ముగులదొడ్డి ఎంపిటిసి రమేష్, కోల్‌మాన్‌పేట తెలుగుదేశం యువనాయకులు గుడిసె రామంజి వైయస్ఆర్‌లోకి బాలనాగరెడ్డి సమక్షంలో చేరారు.

## బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:**

పట్టణ శివార్లలోనీ జాతీయ రహదారిలో శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో బస్సు ఢీకొని ఒక మహిళా మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళితే వైయస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం తిప్పిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన శ్రీవాణి (38) తన భర్త చెన్న కృష్ణారెడ్డి తో కలిసి ఆళ్లగడ్డలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి సొంతూరుకు వెళుతుండగా వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఏవి గోడౌన్స్ వద్ద బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బైపాస్ దాటి 40 జాతీయ రహదారిపైకి చేరుకోగానే వెనుక నుంచి వస్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు (జగన్ ట్రావెల్స్) వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో శ్రీవాణి వాహనంపై నుంచి ఎగిరి నేరుగా రహదారిపై పడటంతో తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందారు.భర్త చెన్నకేశవరెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## ఏపీ సెట్ పరీక్షను లోటుపాటు లేకుండా నిర్వహించాలి

**– అబ్జర్వర్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు**


ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో ఆదివారం జరిగే ఏపీ సెట్-2024 పరీక్షను ఎటువంటి లోటుపాటు లేకుండా నిర్వహించాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఏపీ సెట్-2024 స్పెషల్ అబ్జర్వర్, డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు శనివారం నగరంలోని పరీక్ష కేంద్రాలను రీజినల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్‌టికె. నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. నగరంలోని 9 పరీక్ష కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను యన చీఫ్ సూపరింటెండెంట్లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సెట్ నిర్వహణ కమిటీ సూచించిన నియామవళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలన్నారు. పరీక్ష నిర్వహణ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.

# ముస్లింలకు టీడీపీ అండ..

మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు



ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లింలకు తెలుగుదేశం పార్టీ అండగానిలుస్తుందని,అభివృద్ధి,సంక్షేమంకూడాసాధ్యం అవుతుందని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహమ్మద్ అన్నారు. ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ. జయనాగేశ్వర రెడ్డి గెలుపుకు శనివారం స్థానిక టీడీపీ మైనార్టీలు నాయకులతో కలిసి మైనార్టీల 9,14,17వార్డుల్లో ఆయన ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు ఓటమి భయంతో టీడీపీ –బీజేపీ పొత్తుపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలోనే మైనార్టీలకు అభివృద్ధి జరిగిందన్నారు. తమ అధినేత చంద్రబాబు హయాంలోనే హజ్ హౌస్ ల నిర్మాణాలు చేపట్టారన్నారు. పేదలకు రంజాన్ తోఫా, విద్యార్థులకు విదేశీ దీవెన చంద్రబాబుదేనన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి టీడీపీ ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మసీదుల అభివృద్ధి నిధులు, పేదలకు దూలహన్ పథకం ప్రవేశపెడితే వైసీపీ హయాంలోఅనేక ఆంక్షలుపెట్టి పథకాన్ని నీరుగార్చారన్నారు. ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం అందించింది టీడీపీయె అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యేగా బీవీ. జయ నాగేశ్వర రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోటీడీపీనాయకులు హుసేన్ పీరా, తురేగల్ నజీర్ అహ్మద్, షాబీర్, హాజీ బడేసా, బందే నావాజ్, సలీమ్, రంజాన్, నాగూర్ బాషా, కటారి రాజేంద్ర, జయన్న తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాకు ఓటు వేసి గెలిపించండి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాఅభ్యర్థి, సోదరుడు గంగుల బ్రిజేంద్రరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సోదరి గంగుల అవంతి రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నల్లగట్ల,బాచ్చాపురం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ఎమ్మెల్యే నియోజకవర్గంలో, గ్రామాలలో చేసిన అభివృద్ధిని వివరించారు. మళ్లీ అభివృద్ధి కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గంగుల బ్రిజెంద్రరెడ్డి(నాని)ని, నంద్యాల ఎంపీఅభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, గంగుల బంధువులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చూసి ఓటెయ్యండి:** నియోజకవర్గంలో వైకాపా చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని బావసిద్ధార్థరెడ్డి అన్నారు. శనివారంఉయ్యాలవాడ మండలం అల్లూరు, కొత్తపల్లెలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నానికి ఓటు వేసి గెలిపించాలన్నారు.

# అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

బీవీ సమక్షంలో టీడీపీలో భారీ చేరికలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంతో పాటు ఎమ్మిగనూరు నియోజవర్గంఅభివృద్ధి చెందాలంటేటిడిపి అధికారంలోకి రావాలని, జరిగే ఎన్నికల్లో తెదేపా విజయం తథ్యమని కూటమి టీడీపీ అభ్యర్థి బీవీ. జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కురువ,బోయ, వడ్డే, వడ్ల, ముస్లిం కమ్యూనిటీ సభ్యులు తిమ్మప్ప, బ్రహ్మయ్య, తిరుమల, ఈరన్న, దస్తగిరి వారి అనుచరులు దాదాపు 150 మంది, అలాగే టీ.ఎస్ కులూరు గ్రామ వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. అన్నిటి ధరలు పెరిగిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. మళ్లీ రాష్ట్ర ప్రగతి సాధించాలన్నా.. ప్రజల కష్టాలు తీరాలన్నా..చంద్రబాబు వంటి సమర్థ నాయకుడికి పట్టం పట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే టీడీపీతోనే సాధ్యమవుతుందని, చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై తాను పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. బీవీ గెలుపుకు సైనికుల్లా పనిచేసి విజయం సాధిస్తామన్నారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న దృశ్యం

## సిలెండర్లలో గ్యాస్ లేనందు వల్లనే నీటిని పంపింగ్ చేశారు..

ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ..




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ద్వారా స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది ఈనెల 25వతేదిన గురు వారం స్థానిక ఎస్సీ కాలనీ వాసులకు రంగుమారిన తాగునీరు సరఫరా చేసినట్లు సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన మండల ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ సాయికుమార్ శనివారం మేజర్ న్యూస్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో గ్యాస్ సిలిండర్లులలో గ్యాస్ అయిపోయినందున పం చాయతీ సిబ్బంది యథావిధిగా తాగునీటిని సరఫరా చేశారని ఆయన చెప్పారు. అయితే సిబ్బంది కూడా గ్యాస్ అయిపోయినట్లు తన దృష్టికి తీసుకునే రాలేదని చెప్పారు. అలాగే గ్యాస్ సిలిండర్ తెప్పించి మంచినీటిని కాలనీ వాసులుకు సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే రెండు నెలల నుంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని కేవలం వంటకు తాగడానికి మాత్రం నీటిని వాడుకోవాలని అయన సూచించారు. తాగునీటిని మాత్రం వృథాగా చేయవద్దున్నారు.

# భూమా కిషోర్ రెడ్డి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమం పెద్ద ఎత్తున జరిగిందని రానున్న ఎన్నికల్లో వైకాపా గెలిస్తే ప్రతి కుటుంబానికి పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని ని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆళ్లగడ్డ టౌన్ లోని లింగమయ్య వీధి, ఎస్వి ప్యాలెస్ స్ట్రీట్ మరియు భూమా సెంట్రల్ ప్లాజా లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో అంబటి మహేశ్వరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కె వి. సుబ్బారెడ్డి ప్రచారం



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా టిడిపి ఎన్నికల పరిశీలకులు డాక్టర్ కె వి సుబ్బారెడ్డి శనివారం ఆర్ కృష్ణాపురం గ్రామంలోటిడిపి ప్రచారం నిర్వహించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టిడిపికి పట్టం కట్టాలని ఆయన ఓటర్లను కోరారు. ఆర్ కృష్ణాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు దాదిరెడ్డి రామిరెడ్డి, రామకృష్ణ, చిన్న రాముడు , రాముడు, ఓబులేసు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# అరాచక పాలనకు చరమగీతం పాడాలి

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



రోడ్ షో నిర్వహిస్తున్న మాజీమంత్రి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత ఐదేళ్లుగా నడుస్తున్న వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి, ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ తెలియజేశారు. శనివారం మండలంలోని శెట్టివీడు, గొడెగనూరు, ముత్యాలపాడు,తోడేండ్లపల్లె గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఆమె మాట్లాడుతూ తెదేపా, జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన సూపర్ సెక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల వారు చితికిపోయారన్నారు. విద్యుత్. బిల్లులు, నిత్యవసర, పెట్రోల్ తదితరాల ధరలను విపరీతంగా పెంచి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నడ్డివిరిచిందన్నారు. యువత, నిరుద్యోగులు, మహిళలు అన్ని రంగాల వారు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారని ఆమె వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,టిడిపి నాయకులు మాజీ సర్పంచ్లు నరసింహారెడ్డి, స్వప్న, మస్తాన్, నన్నెసా,మహబూబ్‌భాష, శేఖర్ రెడ్డి,రామసుబ్బయ్య,రామక్రిష్ణ,సూర్యనారాయణ,మాజీ ఎంపిపి మస్తాన్,ఇండ్ల లక్ష్మిరెడ్డి,రమణారెడ్డి,బ్రహ్మం,సయ్యద్ షరీఫ్,శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్, హుసేన్ రెడ్డి,సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎరకలచెరువులో ఎంపిపి ప్రచారం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంగాటి శ్రీదేవమ్మను గెలిపించాల్సిందిగా క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి కోరారు.మండల పరిధిలోని ఎరకల చెరువు గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇంటింటి ప్రచారంలో ఆయన ఓటర్లతో మాట్లాడుతూ,పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవమ్మను, కర్నూలు ఎంపిగా బి.వై రామయ్యను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి,మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు,సొసైటీ చైర్మెన్ డి.బ్రహ్మనందరెడ్డి,పత్తికొండ మార్కెట్‌యార్డు ఉపాధ్యాక్షులు మాధవరావు,స్థానిక నాయకులు కె.ప్రహ్లద, నాగరాజు,పరుశురాముడు,ఇంకా పలువురు పాల్గొన్నారు.

# భాగవతం భావితరాలకు భవిష్యవాణి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** భాగవతం భావితరాలకు భవిష్యవాణి లాంటిదని టీటీడీ హిందు ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె గ్రామంలో నాలుగు రోజుల పాటు ప్రజలకు ఆంజనేయ స్వామి దేవాలయం నందు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే రామాయణ, మహాభారతం, భగవద్గీత ప్రవచనాలను భానోజీరావు వినిపించారు.సాయంత్రం గోపుజా కుంకమార్చనతోపాటు ధార్మిక సభా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు శివశంకర్, రంగన్న, హనుమంతు, మహా నంది, మధు, రామకృష్ణ శ్రీదేవి, నాగలక్ష్మి, విరూపాక్షమ్మ రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.



గాజులదిన్నెలో గోపూజ చేస్తున్న టీటీడీ హిందు ధర్మపరిషత్ కార్యనిర్వాహకులు వెంకటరెడ్డి

# టీడీపీని వీడి వైసీపీలో చేరిక

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రిలోని 16,18 వార్డులలో 12 కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన 18 వవార్డ్ టిడిపి ఇంచార్జ్ అలంసా గారి జోహరుద్దీన్, కార్పెంటర్ జమాల్ బాషా, కార్పెంటర్ యాసీన్, ఖాజా హుస్సేన్, బచ్చు పల్లి మహబూబ్ బాషా. ఖాదర్‌బాషా, మాబాషా తో పాటు 12 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి, ఏపీ జలవనుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ ,డాక్టర్ రమేష్ రెడ్డి, వైస్సార్సీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరభద్రుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగుదేశంలో చేరిన శ్రీరామ్‌నగర్ యువత

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని 23వవార్డు శ్రీరామ్‌నగర్‌కు చెందిన యువకులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ కార్యాలయంలో ఆయనను కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టీజీ భరత్‌కు సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నామన్నారు. టీజీ భరత్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ లాగే తాను ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు.. యువత కదలివచ్చి టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. జనసేన కర్నూలు ఇన్‌చార్జి అర్షద్ పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మనందరి లక్ష్యం

**కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదా 10 సంవత్సరాల అమలు. ఏఐసీసీ అబ్జర్వర్ వి.శంకర్ మరియు నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మి నరసింహ యాదవ్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ ఏఐసీసీ ఎన్నికల ఆబ్జర్వర్ శంకర్ మరియు నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మి నరసింహయాదవ్ ముఖ్యఅతిథులుగాహాజరయ్యారు. అనంతరం లక్ష్మి నరసింహ యాదవ్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలను అధికారములోకి వచ్చిన వెంటనే చేస్తుందని,నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అటవీ ఆధారిత పరిశ్రమలు తీసుక రావటం జరుగుతుందని, తెలిపారు.నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అన్ని జాతీయ రహదారులను నాలుగు లైన్ల రోడ్లు వేస్తామని,రోడ్లకి ఇరువైపులా దేశీయ చెట్లు పెంచుతామని,రోడ్లు వెంటనే సరిచేయటానికి రోడ్డు గార్డ్స్ ఉద్యోగాలు ఇస్తామని, నంద్యాల పార్లమెంట్లో అత్యంత వెనుక బడిన ప్రాంతం,నీటి పారుదల లేని డోన్ నియోజక వర్గంలో అధికారం లోనికి వచ్చిన వెంటనే ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా శ్రీశైలం దేవాలయమును తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా అభివృద్ధికి కృషి చేస్తామని,బనగానపల్లె నియోజకవర్గంలోని చాలా గనులు ఉన్నాయి,వాటిని పూర్తిగా వెలికి వెనుకబడిన ప్రజలుకు లాభాలు పంచి పెడతామని తెలిపారు.ఆళ్లగడ్డలో రైతులకు మద్దతు ధర ఇవ్వడానికి కృషి చేస్తామని తెలిపారు.పాణ్యం నియోజకవర్గంలో ఉన్న విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామని, నందికొట్కూరులో ఆహార పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉన్న డోన్ నియోజకవర్గం అభ్యర్థి గార్లపాటి మద్దిలేటి స్వామి, బనగానపల్లె అభ్యర్థి బాలుయాదవ్,శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి అసర్ సయ్యద్ ఇస్మాయిల్, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ యాదవ్ , మానపాటి శ్రీనివాస్ గౌడ, బేతంచేర్ల మండల అధ్యక్షులు రామాంజినేయులు , ప్యాపిలి మండల అధ్యక్షులు మహేంద్ర, సిరివెళ్ళ మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహ మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో టీడీపీ విజయాన్ని ఎవ్వరు ఆపలేరు..బీవీ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఈ సార్వత్రిక ఎన్నికలలో ఏపీలో టీడీపీ విజయాన్ని ఎవ్వరు ఆపలేరని వచ్చేది టీడీపీ ప్రభుత్వమే నని ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వేముగోడు తిప్పనూరు, బోదేపాడు గ్రామంలో బీవీపర్యటించారు.ఆయాగ్రామాలలో ఆయనకుప్రజలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆయాగ్రామాలలోని వీదులలోర్యాలీ నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు, నిరుద్యోగ లకు, యువతకు మహిళలకు చేసే అభివృద్ధి పనులను గురించి వారికి వివరించారు.జగన్ ఈఎన్నికలలో గెలవడానికి చేస్తున్న ఎత్తుగడలు అన్ని ఇన్నికావని ప్రజలు అన్ని గవ సనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సారి ఎన్నికలలో జగన్ ఎత్తుగడలు సాగవని ఆయన అన్నారు. ఈ సీఎంజగన్‌పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమైందన్నారు. మం డలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికి సమస్యను పరిష్కరించేందుకు అధికార పార్టీ నాయకులు మందుకు రాకపోవడం దారుణం అన్నారు. రైతులకు వైసీపీ పాలనలో తీవ్రఅన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను టీడీపీ హయాంలో ఎంవీఎస్ స్కీం ప్రకటించి రూ.13.50 కోట్ల నిధులకు కూడా విడుదల చేశాం అయితే ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీరాసాహెబ్, తిరుపతయ్యానాయుడు, కులుమాల రాముడు, చాంద్బాషా, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రంగస్వామినాయుడు, రాంపురం రఫీక్, రమేష్ నాయుడు, నూరహమ్మద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి

# నంద్యాల అభివృద్ధి అంటే శిల్పా-ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిరెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల అంటే శిల్పా, శిల్పా అంటే అభివృద్ధి అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో శిల్పాకు ముందు నంద్యాల శిల్పా తర్వాత నంద్యాల అని చెప్పుకునేలా అభివృద్ధి చేశానన్నారు. శనివారం ఆయన భీమవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి, ప్రధాన మంత్రులను, మంత్రులను ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన దేశ నాయకులను, రాజకీయ ఉద్దండులను అందించిన ఘన చరిత్ర మన నంద్యాలకు ఉందన్నారు. ఎందరో మహానుభావులు, రాజకీయ నాయకులు వచ్చారు, వెళ్లారన్నారు. గత 25 సంవత్సరాలలో నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నవనందుల నిలయం నంద్యాలను శిల్పా కుటుంబం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. మాకు చరిత్ర ఉందని చెప్పుకునే నాయకులు కేవలం అధికారం అనుభవించారే తప్ప నంద్యాలకు చేసిన అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. అధికారం చేపట్టిన తర్వాత నంద్యాలలో అభివృద్ధి, సంక్షేమం చేపడుతూ నంద్యాల ప్రగతి పథంలో నడిపిస్తున్నానని ధైర్యంగా, గర్వంగా చెబుతున్నామన్నారు. రానున్న ఎన్నికలలో మరో అవకాశం కల్పించాలని, నంద్యాల మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. శిల్పా రవి అన్న జై, జగనన్నకు జైజై నినాదాలతో హోరెత్తించారు కార్యకర్తలు, అభిమానులు. గ్రామంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలో తాను అధికారంలో ఉన్న 5 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, గోపవరం సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రాఘురాం రెడ్డి, గోపవరం వంశీధర్ రెడ్డి, బలరామ సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేశాం.. ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి జగనన్నను మరోసారి సీం చేద్దామని పత్తికొండ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ కోడలు రమ్యారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగనేనిదొడ్డి, బొందిమడుగుల, ననసారాళ్ళ, నల్లగుండ్ల గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గిడ్డయ్య, మునిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ జల్లా సుంకన్న, శ్రీనివాసరెడ్డిలు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ఆమె సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకు లు పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, నాగభూషణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, జడ్పీటీసీ పులికొండనాయక్ పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం | 28 ఏప్రిల్ 2024

## తెలంగాణ మద్యం పట్టివేత


పట్టుబడిన తెలంగాణ మద్యం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ మధ్యంను తరలిస్తుండడంతో పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం నుంచి కృష్ణానది మీదుగా దాటి సంగమేశ్వరం వద్ద తెలంగాణ మధ్యం సీసాలను ఒక వాహనంలో తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు వెళ్లి పట్టుకున్నారు. దాదాపు 91 బాక్సులలో ఈ మధ్యం సీసాలను ఒక ప్రత్యేక వాహనంలో తరలిస్తుండగా నలుగురు వ్యక్తులతో పాటు మధ్యం సీసాలను, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌లో ఉంచినట్లు ఎస్ఐ హరి ప్రసాద్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ మద్యం విలువ దాదాపు రూ.5లక్షల 60వేలు ఉంటుందని తెలిపారు. ఎన్నికల వేళ తెలంగాణ మధ్యానికి భారీగా డిమాండ్ ఏర్పడింది. ప్రతిరోజు ఏదో ఒక రూపంలో పోలీసుల కళ్లుగప్పి తెలంగాణ మధ్యాన్ని తరలిస్తున్నారు.

## టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శిగా షేక్ వహీదా


నియామకపు పత్రాన్ని అందజేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్

**నంద్యాల, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శిగా షేక్ పరిదా నియమితులయ్యారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ ఆమెకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీచ రాజకీయాలను తరిమికొట్టేందుకే యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. షేక్ వహిదా మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతకు కట్టుబడి పని చేస్తానన్నారు. మహిళలను చైతన్యం చేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## నంద్యాలపై అందరి దృష్టి

### నేడు శ్యామ్ ఆత్మీయ సమావేశం - హాజరు కానున్న రాజకీయ నేతలు


బహిరంగ సభ ప్రాంగణం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ప్రత్యక్ష రాజకీయాల్లో తానేంటో నిరూపించుకున్న స్వతంత్ర కౌన్సిలర్ ఖండే శ్యామసుందర్‌లాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంపై అందరి దృష్టి పడింది. సార్వత్రిక ఎన్నికల వేళ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ఖండే శ్యామ సుందర్ లాల్ రాజకీయ ఆరంగేట్రానికి తెలుగుదేశం పార్టీని ఎంచుకున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఖండే శ్యామసుందర్‌లాల్‌తోపాటు ఆయన ఆత్మీయులు టీడీపీలో చేరిన విషయం పాఠకులకు విధితమే. మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా చరిత్రను సృష్టించిన శ్యామసుందర్‌లాల్ పార్టీలో చేరిన తర్వాత ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ సాయి ఐశ్వర్యం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపి అభ్యర్థి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఆర్ఐసి మాజీ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఎవిఆర్ ప్రసాద్, తాతిరెడ్డి తులసిరెడ్డి, బీజేపీ, జనసేన నాయకులతోపాటు ఆర్యవైశ్య ప్రముఖులు హాజరు కానున్నారు. ఆత్మీయ సమావేశానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమావేశానికి భారీ జనసమీకరణ జరుగుతుంది. సుమారు మూడు వేల మందితో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వర్గీయులు తెలిపారు. అటు పాత్రికేయ వృత్తితోపాటు ఇటు రాజకీయాల్లో రాణిస్తున్న శ్యామసుందర్ లాల్ సమావేశం ఆసక్తిని రేకెత్తిస్తుంది. తన రాజకీయ ప్రస్థానంలో ఒడిదుడుకులను ఆయన ప్రస్థావించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమావేశాన్ని విజయవంతం చేసి తానేంటో నిరూపించుకునే ప్రయత్నంలో ఆయన నిమగ్నమయ్యారు.

## సంక్షేమ పథకాలు ఇంటివద్దకే అందించిన ఘనత వైసీపీదే

- ఎమ్మెల్యే కాటసానిరాంభూపాల్‌రెడ్డి
- టిడిపి హయాంలో కరువు కాటకాలే
- ప్రజల కోసం పనిచేసే నాయకులు వైసిపి నాయకులు
- పర్సంటేజీల కోసం పనిచేసే వారు టిడిపి నాయకులు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు మీ ఇంటి వద్దకే అందించిన ఘనత వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సోమయాజుల పల్లె వెంకటాపురం చెన్నంశెట్టి పల్లె,కొమరోలు, పాలకొలను, చింతలపల్లె గ్రామాలలో ప్రచారం నిర్వహించి సమావేశంలో ప్రజలతో మాట్లాడారు. ముందుగా ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో ప్రజలకు వివరించారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ఎన్నికల ఇచ్చిన ఏ ఒక్క నెరవేర్చలేదని పరిపాలనలో గత ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి గల తారతమ్యాన్ని గుర్తించాలని ప్రజల కోసం పనిచేసే నాయకులు వైసిపి నాయకులేనని పర్సంటేజీల కోసం పనిచేసే వారు టిడిపి నాయకులని అన్నారు.



ఆసరా చేయూత అమ్మ ఒడి పెన్షన్లు విద్యా దీవెన కుల వృత్తుల వారికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కేవలం అధికారం కోసమే టిడిపి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని నిత్యం మీ అందుబాటులో ఉండే నాయకున్ని గుర్తించాలని గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారానే పెన్షన్లు మంజూరు చేసేవారని అలాంటి వ్యవస్థ లేకుండా నేరుగా అర్హత ప్రామాణికంగా సంక్షేమానందించిన ఒకేఒక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని టిడిపి ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి ఉన్న బేదాన్ని గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా పోచ బ్రహ్మానంద రెడ్డిని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ ఎంపీపీ తిప్పన్న జెసిఎస్ కన్వీనర్ లోటరీ భాష,సోమయాజులపల్లె పల్లె సర్పంచ్ మదన్,వైసిపి నాయకులు వెంకట్ రెడ్డి చంద్రారెడ్డి అబ్రహం స్వాములు బోయ కృష్ణ,కొమరోలు సర్పంచ్ రామచంద్రుడు,వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ నాగ శేషులు, భగవంతు రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కాల్వబుగ్గ సర్పంచ్ పెద్ద వెంకటేశ్వర్లు , ఎంపీటీసీ నాగిరెడ్డి, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు భాస్కర్ నాయుడు సుల్తాన్ శేఖర్, పాలకొల్లు వైసిపి నాయకులు వెంకటరామిరెడ్డి,సుబ్బారెడ్డి, శివారెడ్డి, రమేష్, మద్దయ్య రామచంద్రుడు మహబూబ్బాషా, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ నాయకులు గ్రామాల్లోని కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రచారాలలో దూసుకుపోతున్న యువనేత


ప్రచారంలో అవ్వను ఆప్యాయంగా పలకరిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు నియోజకవర్గ వైకాపా యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి తన తండ్రి విజయం కోసం ప్రచారాలలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని మిద్దెపల్లె, అనుంపల్లె గ్రామాలలో యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు, వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామాలలోని గడపగడపకు తిరుగుతూ తన తండ్రి బుగ్గన చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ, మరోసారి మీ ఆశీర్వాదం కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, ఎద్దుపెంట సర్పంచ్ బంగారు జయచంద్ర, వైకాపా నాయకులు సోమేష్‌యాదవ్, ఆయా గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 80 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం

- దాదాపు రూ.5లక్షల కర్ణాటక మద్యం స్వాధీనం
- చెక్ పోస్టులలో నామమాత్రపు తనిఖీలు
- గతంలో పట్టుబడ్డ మద్యం డంప్‌లలో నిందితులను అరెస్టు చేయని వైనం


పట్టుబడ్డ అక్రమ మద్యంతో సెబ్ పోలీసులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజజవర్గ పరిధిలోని ఆస్పరి మండలం యాటకల్లు గ్రామం నుండి తొగరగల్లు గ్రామానికి వెళ్లే బండి రస్తాలో కర్ణాటక నుండి అక్రమ మద్యం తరలిస్తున్న హొలగుంద మండలానికి చెందిన మంజునాథ్, డ్రైవర్ తౌసిఫ్ లు బొలెరో పికప్ వాహనంలో తరలిస్తున్న 80 బాక్సుల మధ్యాన్ని డిటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నరసనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది, ఎమ్మిగనూరు బీఎంపిపి వారి సమాచారం మేరకు అరెస్టు చేసి బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ సోమశేఖర్ తెలిపారు.తనిఖీలో మంజునాథ్ ను పట్టుకోగా డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ కేసుతో సంబంధం ఉన్న ఇంకా ముగ్గురు వ్యక్తులను పట్టుకోవడానికి జిల్లా ఎన్ఫోర్స్ మెంట్ సె బ్ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో రెండుటీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాడులలో సిబ్బంది వీరాస్వామి, వెంకటరాముడు, నాగరాజు, షేక్షావలి, రాముడు, బసీర్, కరుణాకర్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. అయితే ఇటీవల రామదుర్గం గ్రామంలో రెండు రోజుల్లో దాదాపు200 పైగా కర్ణాటక మద్యం దొరికినా కేవలం ఒక్కరిని మాత్రమే పట్టుకోగా మిగతా వారిని పట్టుకున్న విషయం ఇంతవరకు తెలపలేదు.గ్రామంలో ఒక లీడర్ క్వారీ కొండల్లో దాచి న మద్యం పై ఎవరిపై కేసు నమోదు చేశారో అధికారులు బహిర్గతం చేయకపోగా సెబ్ అధికారులు పట్టిన మద్యంలో కూడా అదే వ్యక్తి ఉన్నా ఇంతవరకు నిందితులను పట్టుకున్న విషయం పోలీసులు వెల్లడించకపోవడంలో ఆంతర్యం అర్థం కావడం లేదు. అక్రమ మద్యాన్ని మాత్రం భారీగా పట్టుకున్నా నిందితులను పట్టుకోవడంలో జాప్యం చేస్తున్నారు. కొంతమందిని పారిపోయినట్లుగా చెబుతున్నారు. ఏది ఏమైనా పోలీసులు నిందితులను పక్కదోవ పట్టిస్తున్నట్లు తెలుస్తుంది.ఎన్నికల సమయంలో నిందితులను వదలడం వల్ల మరో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే ఆస్కారం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు రిడ్జ్ స్కూల్ విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని రిడ్జ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో చక్కటి ప్రతిభను కనబరచి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో సుహాస్ హరిరెడ్డి, రామసుభాష్‌చంద్ర, భరత్, సుప్రీత్, కృష్ణవంశీ, వెంకట, స్వాతిక్, యశ్వంత్‌రెడ్డి, భరత్, జాకోప్‌రాజ్, బాలికల విభాగంలో యశ్వసిని, రెడ్డికీర్తి, మోక్ష, అమృత, ర్షూన్సీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సీఈవో జి.గోపినాథ్ మాట్లాడుతూ మా స్కూల్‌కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కోచ్ సుందర్‌రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రన్, వ్యాయామ బృందం పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్ పెండేకల్లులో ప్రభుత్వ జూనియర్ కళాశాల



మాట్లాడుతున్న ఎంఈవో రామవెంకటేశ్వర్లుగౌడ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ పెండేకల్లు జడ్పీ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి జూనియర్ కళాశాల నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రామవెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి జడ్పీ పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి అర్హులైన విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకోవాలని విద్యాశఖూఖ కమిషనర్, ఆర్జేడీ, డీఈవోలు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ప్రస్తుతానికి జూనియర్ కళాశాల నిర్వహణ బాధ్యత స్థానిక ప్రధానోపాధ్యాయుడు నరేంద్రప్రసాద్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జూనియర్ కళాశాలలో ఎంపీసీ, సీఈసీ గ్రూపులకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావునా పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



టీడీపీలో చేరిన దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామానికి వైసీపీ నాయకులు, 30కుటుంబాలు టీడీపీలో చేరారు. టీడీపీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని గెలిపించుకోవాలన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరికి తమ సంపూర్ణ మద్ధతు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, ఖబీర్‌బాష, దాసు, రవి, దాసు, చిన్నతిమ్మప్ప, పెద్దనరసింహులు, మస్తాన్, రసూల్, పెద్దరాజు, యేసన్న, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం వైయస్ జగన్ ధ్యేయం



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించడమే వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి అభ్యర్థి సతీమణి స్టెల్లా సతీష్ జెడ్పీటీసీ రఘునాథ్ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, డిజిటల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కరెంటు మల్లారెడ్డి లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని కొండ పేటలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లను కలుసుకొని వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సతీష్ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిర్మించారని అన్నారు. అదేవిధంగా ఆరోగ్య సురక్ష పథకం పేరుతో అందరికీ అందరికీ వైద్యం అందే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగిందని ఓటర్లకు తెలిపారు. బీసీలకు మైనార్టీలకు ఎస్సీలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యతనిచ్చిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అటువంటి పార్టీని తిరిగి అధికారంలోకి దక్కింది తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలను ప్రజలు వినే పరిస్థితిలో లేరని, కొత్తరాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటే గతంలో రాష్ట్రప్రజలు ఒక అవకాశం ఇచ్చినప్పటికీ రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని వారు చెప్పారు. ఇప్పుడు ఎలాగైనా సీఎం కూర్చుని చేపట్టాలని పదవికాంక్షతో అమలుపరచడానికి వీలులేని పథకాలను కల్లబొల్లి మాటలతో చెప్పడం విడ్డూరంగా ఉందని, అలాంటి వారి మాటలు నమ్మే పరిస్థితుల్లో ఓటర్లు లేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి ఆదిమూలపు సతీష్ కూతురు కొడుకుతోపాటు స్థానిక నేతలు కటిక మాసుం, రాఘవేంద్ర, లింగమూర్తి, పుల్లయ్య, శ్రీనివాసులు ఆచారి, బోయ వెంకటేష్, నేసే శ్రీనివాసులు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిన గోరంట్ల మాజీ సర్పంచ్



వైసీపీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** శనివారం నగరంలోని కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమలూపు సతీష్ సమక్షంలో గోరంట్ల మాజీ సర్పంచ్ నక్క పరమేశ్వరనాయుడు, మాజీ ఉపసర్పంచ్ చిన్న మాదన్న, వార్డు మెంబర్ లాలేమ్మ వైసీపీలో చేరారు. వారికి పార్టీకి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### – ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని గడివేముల ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య అన్నారు. మండలంలోని గని గ్రామంలో శనివారం గ్రామ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో వర్గ వైశమ్యాలు, రెచ్చగొట్టె వ్యాక్యలు చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే సోషల్ మీడియాలో పోస్టర్లపైన నిఘా ఉంటుందని గ్రామాల్లో పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు చేస్తున్నారని ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడితే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో నాటుసారా, పేకాట, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కడచూపు కన్నీటినే.. మిగిల్చింది



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కుటుంబంలోని వారందరినీ దైవదర్శనానికి పంపించాడు. కేవలం పది నిమిషాల వ్యవధిలోనే కుటుంబ సభ్యుల ముందే రోడ్డు ప్రమాదంలో రోడ్డు ప్రమాదంలో మరణించి పరలోకాలకు పైనమై కుటుంబ సభ్యులకు కడచూపు కన్నీటిని మిగిల్చిన ఘటన శనివారం కోడుమూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఇలా ఉన్నాయి. పట్టణంలో నివసిస్తున్న కామార్తి శేఖర్ (47)వాణి అనే దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. శేఖర్ గూడూరు పట్టణంలోని పెట్రోల్ బంకులో పనిచేయడంవల్ల ప్రతిరోజు కోడుమూరు నుండి ప్యాలకుర్తి మీదుగా గూడూరు కి వెళ్లి వస్తుంటాడు. అయితే వీరి బంధువులు తెలంగాణలో అమ్మవారిని చేస్తున్నారని పిలుపురావడంతో అమ్మ,నాన్నతో పాటు కుటుంబ సభ్యులందరినీ ఆటోలో తెలంగాణకు సాగనంపాలనుకున్నాడు. ఆ క్రమంలోనే కుటుంబ సభ్యులందరూ నీవు కూడా సెలవు తీసుకొని వస్తే అందరం కలిసివెళ్లి దైవ దర్శనం చేసుకున్నట్లు ఉంటుంది రమ్మని కామార్తి శేఖర్ ను కుటుంబసభ్యులు బ్రతిమలాడారు. మృత్యు మరో రూపంలో తనను తరుముతోందని తెలియని శేఖర్ మీరు వెళ్ళండి నేను పనికి తప్పకుండా వెళ్లాలనిచెప్పి వారిని ఆటోలో ఎక్కించి, వెంటనే తానుకూడా ద్విచక్ర వాహనంపై గూడూరు కు



బయలుదేరాడు. ఇంతలోనే పెద్దకాల్వ సమీపంలో కర్నూలు నుండి Ap 39 NS 2639 నెంబర్ గల బొలెరో వాహనం, మరొక వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గుద్దడంతో కామర్తి శేఖర్ అక్కడికక్కడే మరణించాడు. ఆటోలో ప్యాలకుర్తి మీదుగా తెలంగాణకు బయలుదేరిన కుటుంబ సభ్యులు ఈ ప్రమాదాన్ని చూసుకుంటూనే దాటిపోయారు. ఉన్నట్టుండి తమ వాడు కూడా ద్విచక్ర వాహనం పైన బయలుదేరాడు ఎక్కడున్నాడో తెలుసుకుందామని కామర్తి శేఖర్ కు ఫోన్ చేశారు. అయితే ఎంతసేపటికి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన పెరిగింది. మృతుని




పరిసర ప్రాంతాల్లో పడ్డ సెల్ ఫోన్ రింగ్ కావడంతో అక్కడున్నవారు లిఫ్ట్ చేసి ఈయనకు ప్రమాదం సంభవించింది మృతి చెందాడని తెలపడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆటోను తిప్పుకొని ప్రమాద స్థలానికి చేరుకొని తమకళ్ళ ముందే జరిగిన సంఘటనతోకన్నీటి పర్యంతమయ్యారు. కడచూపు కన్నీటినే.. మిగిల్చిందని భార్య వాణి, దైవదర్శనానికి రమ్మన్న రాకుండా మాకంటే ముందుగానే దేవుని దగ్గరికి వెళ్లి పోయావా.. అని కుటుంబ సభ్యుల రోదనలు అక్కడ మిన్నంటాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సూర్య



గ్రామాలు అభివృద్ధి చెందాలంటే

# టీడీపీతోనే సాధ్యం



రోడ్‌షోలో మాట్లాడుతున్న కేఈ శ్యామ్‌కుమార్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గత టీడీపీ ప్రభుత్వంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, అందుకోసం ఈ ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేయాలని పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్ ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని రాంపురం, ఎర్రగుడి, జొన్నగిరి, చిగుర్లగుట్టతాండ, ఎలమ్మగుట్టతాండ, మీటేతాండ, సూర్యతాండ, ఉప్పర్లపల్లి గ్రామ పంచాయతీలతోపాటు మజారా గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు కొట్టాల వెంకటరాముడు, భీమిలింగప్ప, దేవేంద్ర, మల్లయ్య, చంద్రన్న, చిన్నజొన్నగిరి నాగరాజు, బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్‌యాదవ్, అప్పవేణు, రామునాయక్, శంకర్‌నాయక్, గురుస్వామి, బాలన్న, లక్ష్మణస్వామి, సంగాల క్రిష్ణ కేఈ శ్యామ్‌కుమార్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన రోడ్‌షోలో కేఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో తన తండ్రి కేఈ కృష్ణమూర్తి డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించడం జరుగిందన్నారు. ప్రజలకు శాశ్వతంగా తాగునీరు అందించేందుకు ఉప్పర్లపల్లె గ్రామం వద్ద మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించిన ఘనత టీడీపీదేనన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ రెండు ఓట్లను సైకిల్ గుర్తుకే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ నాయకులు పగిడిరాయి ఈశ్వర్‌రెడ్డి, తిమ్మయ్యచౌదరి, మనోహర్‌చౌదరి, శివరాంచౌదరి, క్రిష్ణమూర్తిచౌదరి, వెంకటపతి, కొమ్ము వెంకటేష్, రాంపల్లితిరుపాల్‌నాయుడు , మాబాష, శ్రీనివాసగౌడ్, నీలా మనోహర్, ప్రసాద్, ప్రతాప్‌యాదవ్ పాల్గొన్నారు.

# కోట్ల సమక్షంలో టిడిపిలోకి చేరికలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి 30 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా శనివారం డోన్ పట్టణంలోని స్థానిక కోట్ల స్వగృహం నందు ప్యాపిలి పట్టణంలోని నడిమిగేరికి చెందిన 30 కుటుంబాలు మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాజా నారాయణమూర్తి, గడ్డం అంకిరెడ్డి, రాజారవి, కొంగనపల్లి మధుల ఆధ్వర్యంలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబునాయుడితోనే సాధ్యం అని, సైకో పాలనకు ఓటుతో చరమగీతం పాడుదామని, అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోట్ల సమక్షంలో టిడిపిలో చేరిన 30 కుటుంబాలు



పార్టీలో చేరుతునున దృశ్యం

## వైసీపీలోకి చేరికలు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ కార్యాలయంలో శనివారం ఎమ్మార్పీఎస్ యువజన సంఘం నాయకులు, మహిళలు, కార్యకర్తలు దాదాపు 200మంది మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీలోకి అధికారంలోకి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి.శంకర్

## కార్యకర్తలే పార్టీకి పునాది

- ఆశావాహులు నిరుత్సాహ పడవద్దు న్యాయం జరుగుతుంది
- ఏఐసీసీ ఎన్నికల పరిశీలకుడు వి.శంకర్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కార్యకర్తలు పార్టీకి పునాది లాంటి వారిని, కార్యకర్తలు లేనిది పార్టీ లేదని, ఆశావాహులు నిరుత్సాహ పడవద్దని తప్పకుండా న్యాయం జరుగుతుందని జాతీయ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడు వి.శంకర్ అన్నారు. శనివారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం, సార్వత్రిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీలో అవకాశవాదులు పార్టీలు మారిన స్వచ్ఛమైన కార్యకర్తలు మిగిలరన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న అలాంటి వారికి పార్టీలో సముచిత స్థాణం తప్పకుండా కలుగుతుందన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారు టికెట్ల విషయంలో ఎవరైనా ప్రయత్నాలు చేసుకోవచ్చని కానీ ఒకరికి మాత్రమే అవకాశం లభిస్తుందన్నారు. అలాంటప్పుడు సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదన్నారు. మనందరం కుటుంబ సభ్యులమని, ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబురావు, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పీజీ రాంపుల్లయ్యయాదవ్, కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి షేక్‌జిలాని, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు ఉండవల్లి వెంకటన్న, పీజీ నరసింహులుయాదవ్, రామస్వామి, అనంతరత్నం, చిప్పగిరి లక్ష్మినారాయణ, వెంకటరెడ్డి, సత్యనారాయణ, లాజరసర్, ప్రమీల, వెంకటసుజాత, వివిధ నియోజకవర్గ, మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి

# అనే దమ్మున్న నాయకుడు జగనన్న : విరుపాక్షి

- వైసీపీ మేనిఫెస్టోలో అమలు చేసే సంక్షేమ పథకాలే పెట్టారు
- బాబులాగా ప్రజలను మభ్య పెట్టే హామీలు ఇవ్వలేదు



అవ్వను ఓటు అడుగుతున్న దృశ్యం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మీకు మంచి జరిగిఉంటేనే ఫ్యాన్ కు ఓటెయ్యండి అని చెప్పే దమ్మున్న నాయకుడు వైఎస్ జగనన్న అని తాను అమలు చేసే పథకాలను మాత్రమే మేనిఫెస్టో లో పెట్టారని వైసిపి అధినేత జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజకర్షకమని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. శనివారం వారు సూర్య పత్రికతో మాట్లాడుతూ జగనన్న గత పాలనలో ప్రజలకు అందించిన నవరత్నాల కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు పెట్టారని పేదలకు, విద్యార్థులకు, రైతులకు, యువత, మహిళలకు అందరికి ఆమోదం అయ్యేలా మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు. జగనన్న రూపొందించిన వాటిలో అమ్మఒడి 15 వేల నుండి 17వేలకు పెంచారని, డ్వాక్రా సంఘాలకు 3లక్షల వరకు సున్నా వడ్డీ, కళ్యాణమస్తు, ఇప్పటికే అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినా ఏవైనా అనివార్య కారణాల వల్ల మిగిలిన వారికి ఇల్లు మంజూరు, పెన్షన్స్ 3వేల నుండి 3500కు పెంపు, కాపు నేస్తం 60వేల నుండి 1,20000 పెంపు ఈబీసీ నేస్తం45వేల నుండి1,05000 పెంపు, వైఎస్సార్ చేయూత 75 వేల నుండి ఒకలక్ష 50 వేలకు పెంపు, రైతుభరోసా 13500 నుండి 16వేల వరకు, మత్స్యకార భరోసా వాహనమిత్ర 50వేల నుండి లక్షకు పెంపు అలాగే కేవలం ఆటో డ్రైవర్ లేక్ కాదు లారీ టిప్పర్ అలాగే సొంత వాహనంకు డ్రైవర్ గా నడిపే అందరికీ వాహనమిత్ర అందజేత, డ్రైవర్ల ప్రమాద భీమా 10,00000, లా నేస్తం, చేనేత నేస్తం 12వేల నుండి 24వేలకు పెంపు, యువత ఉపాధికి ప్రతీ నియోజకవర్గంలో స్కిల్ హబ్, విద్యలో సంస్కరణలు తెచ్చి ఇంగ్లీష్ ను ఎల్ కేజీ నుండి అమలు, విద్యా, వసతి దీవెన, అత్యవసరంగా 3590 అధ్యాపకుల పోస్టుల నియామకం, ఆరోగ్యశ్రీ ని 25 లక్షల వరకు పెంపు మెరుగైన డాక్టర్స్ చే చికిత్సలు, దేవాలయాల నిర్మాణం కోసం ప్రత్యేక నిధిచిరు వ్యాపారులకు 10 వేలనుండి 15వేలకు జగనన్న తోడు, విదేశీ విద్యకు అయిన ఖర్చుకు వడ్డీ ప్రభుత్వం భరిస్తుందని, 25000 లోపు జీతం తీసుకునే వారికి ప్రభుత్వ పథకాలు వర్తింపు, జిల్లా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ప్రతీ జిల్లాలో ఇండస్ట్రీ డెవలప్మెంట్, విశాఖపట్నం పరిపాలన రాజధాని, అమరావతి శాసన రాజధాని, కర్నూలు న్యాయ రాజదానిగా పాలన వేదావతి, పోలవరం ఇలా పెండింగ్ ప్రాజెక్ట్‌లను అనతికాలంలో పూర్తి చేస్తామని వీటికి దాదాపు 75 నుండి 85 వేల కోట్లు ఖర్చు అవుతుందని రాష్ట్ర బడ్జెట్ లక్ష కోట్లకు పైగా ఉందని మిగిలిన బడ్జెట్ అత్యవసరాలకు, విపత్తులకు ఉపయోగిస్తామని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి వారికి నేరుగా ఖాతాల్లో జమ చేసి అందరి ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే జగనన్న లక్ష్యమని కావున ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఉత్తుత్తి హామీలను అమలు కానీ వాటిని నమ్మవద్దని జగనన్న చెప్పిన నిజమైన హామీలను నమ్మి వైసీపీ ని ఆదరించాలని వారు ప్రజలను కోరారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతో ఆలూరు వైసిపి అభ్యర్థి విరుపాక్షి (ఫైల్)



విరుపాక్షికి తిలకం దిద్దుతున్న మహిళ

సున్నిపెంట గ్రామంలో

# ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత

# బుడ్డా కుటుంబానిదే





★ శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి

★ శ్రీశైలం మండలంలో టీడీపీలోకి భారీగా చేరికలు

★ అడుగడుగున బుడ్డాకు జన నీరాజనం

★ శ్రీశైలం ప్రాజెక్టు,లింగాలగట్టులో బుడ్డా రోడ్ షో కు విశేష స్పందన

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల నియోజకవర్గం పరిధిలోని శ్రీశైల మండల పరిధిలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుండి విశేషణ ఆదరణ లభిస్తుంది.ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా ఆయన శ్రీశైలంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం లింగాలగట్టు,మత్స్యకార గ్రామం, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో బుడ్డా చేపట్టిన రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.కూతురు మేఘనా రెడ్డితో కలిసి ఆయన చేపట్టిన రోడ్ షోలో ప్రజలు నీరాజనాలు పలికారు. అడుగడుగునా హారతులు ఇస్తూ పూలతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన లింగాల గట్టులో మాట్లాడుతూ..తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే లింగాలగట్టు వాసులకు అక్కడ ఇంటి పట్టాలను మంజూరు చేసి అటవీ శాఖ నుండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గృహాలు నిర్మించుకుంటే విధంగా కృషి చేస్తానన్నారు.అలాగే రోడ్లు, వీధిలైట్లు,త్రాగునీటి వసతిని కల్పిస్తామన్నారు.తదుపరి సున్నిపెంట చేరుకున్న బుడ్డాకు స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బస్టాండ్ సర్కిల్లో నిర్వహించిన రోడ్ షోలో బుడ్డా మాట్లాడుతూ.. సున్నిపెంట గ్రామానికి ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత బుడ్డా కుటుంబానికే దక్కిందన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని,నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఏమి అభివృద్ధి చేశారని,మల్లి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారని ఆయన ప్రశ్నించారు.గ్రామంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రోడ్లు వేశానని,అదే వీధిలైట్లు కొనసాగుతున్నాయని, గతంలో నీటి సమస్య దృష్టి సొంత డబ్బుతో మోటర్లు అందజేశానన్నారు.తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని అన్ని వర్గాల ప్రజల్ని ఎలా అభివృద్ధి చేయాలో ఎంతో ముందు చూపుతో సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని,ఎమ్మెల్యే, ఎంపీ రెండు ఓట్లను తెలుగుదేశం పార్టీకి వేసి భావితరాలకు పునాదులు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి,ఉమా మహేశ్వరరావు, బెంజిమెన్ సుబ్బారెడ్డి,శ్రీనివాసరెడ్డి,రమణ, దుర్గ, మీనిగా శ్రీనివాసులు రూపర్స్ సురేష్,ప్రేమ్ కుమార్,మల్లికార్జున, సుబ్బరాయుడు,శ్రీను,పోలయ్య, భోగ్యం శ్రీను,జనసేన ఇన్చార్జి రౌతు అశోక్ కుమార్, సాయి, బుజ్జి, బిజెపి నాయకులు వెంకటేశ్వర్లు, సోమిశెట్టి మల్లికార్జున,నల్లబోతుల మల్లికార్జున బారి స్థాయిలో మహిళలు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శ్రీశైల మండలంలో టీడీపీలో భారీగా చేరికలు**

శ్రీశైల నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో శనివారం శ్రీశైల మండల పరిధిలో భారీగా చేరికలు జరిగాయి. శ్రీశైలంలో బెస్త కాలనీ వెంకట శివుడు,రవి,వెంకటరమణ, చిన్నకృష్ణ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు,దాసరి మల్లికార్జున, బొగ్గుల మల్లి,ఈశ్వరయ్య తోపాటు దుర్గా ఆధ్వర్యంలో 60 కుటుంబాలు,సున్నిపెంట గ్రామంలో వైసీపీ 16వ బూత్ కన్వీనర్ శివకుమార్,నాగరాజు,శీను ఆధ్వర్యంలో 25 కుటుంబాలు, లింగాలగట్టులో సుబ్బరాయుడు, రాతం శ్రీను,భోగ్యం శీను, ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరారు.వీరికి బుడ్డా రాజశేఖర రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోని ఆహ్వానించారు.

---

మండలంలో ముమ్మరంగా

# టీడీపీ ప్రచార కార్యక్రమాలు

### -ఆరు గ్యారెంటీలతో ప్రజలకు లబ్ధి

### -బుడ్డా రాజశేఖర్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి



లింగాపురం గ్రామంలో టీడీపీ నాయకుల ప్రచార కార్యక్రమం

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా టీడీపీ నాయకులు గ్రామాలలో ఎన్నికల కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. బండిఆత్మకూరు గ్రామంలో మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, బరకల కాలనీలో టీడీపీ సీనియర్ నాయకుడు కంచర్ల సురేష్‌రెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, లింగాపురంలో బాబుషఫి, కృష్ణారెడ్డి, ఎర్రగుంట్ల గ్రామంలో సిద్ధయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ మినీ మ్యానిఫెస్టో వల్ల ప్రజా సంక్షేమం జరుగుతుందని, రాష్ట్ర అభివృద్ధి కూడా టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు టీడీపీ ఆరు గ్యారెంటీల వల్ల కొండంత భరోసా ఉంటుందన్నారు. మండలంలోని గ్రామాలలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, అక్రమ కేసులు అక్రమ మద్యం రవాణా గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తున్నారని, వైసీపీ నాయకుల అరాచకాలకు చరమగీతం పాడాలన్నారు. అలాగే ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటారని రైతు కష్టాలను రైతు బిడ్డగా పరిష్కరిస్తారన్నాడు. టీడీపీ హయాంలోనే మండల అభివృద్ధి జరిగిందని మళ్లీ అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని, ఎంపీగా బైరెడ్డి శబరిని గెలిపించుకొని రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బరకలకాలనీలో టీడీపీ నాయకులు సురేష్‌రెడ్డి, బుగ్గరాముడు, ఎన్నికల ప్రచారం

## కర్నూలు జిల్లా భగీరథ సగర సంఘం మద్దతు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆలూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్యన్నకు కర్నూలు జిల్లా భగీరథ సగర ఉప్పర సంఘం సంపూర్ణగా మద్దతు ప్రకటించింది. కర్నూలు జిల్లా సగరులు ఆయన వెంటనే ఉండి ఆయన విజయానికి కృషి చేస్తామని సగర సంఘం సీనియర్ నాయకులు ఏపీ వీరన్న, సగర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాంత్, సగర సంఘం నాయకులు రామచంద్రయ్య, దాసంగం ఓబులేసు, రామ్‌ప్రసాద్, ఎమ్మిగనూరు బ్యాంక్ చైర్మన్ ఉప్పర కొమ్ము రాజశేఖర్, కోడుమూరు రాముడు, చరణ్‌తేజ్, అనంతపురం జిల్లా సగర సంఘం నాయకులు క్రిష్టప్ప, తెలంగాణకు చెందిన వెంకటరావుఛత్రి తెలిపారు. సగరుల ఓట్లు సత్యన్నకు వేసేలా కృషి చేస్తామన్నారు. సగరులు కూడా మిగతా కుల సంఘాలతో కలిసి సత్యన్నకు మద్ధతు కూడగట్టాలని వారు కోరారు.

---

డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన

# విద్యాశాఖ సంయుక్త సంచాలకులు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను రాష్ట్ర కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు డా.సి.క్రిష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. కళాశాలలోని వివిధ విద్యా పరమైన,పరిపాలనమైన రికార్డు లను పరిశీలించి ప్రిన్సిపాల్, అధ్యాపకులకు అనేక సూచనలు చేస్తారు.విద్యా శాఖ కమీషనర్ డా.పోలా భాస్కర్ ఆదేశాల మేరకు వివిధ ఆయన కళాశాలను తనిఖీ చేశారు.అనంతరం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కళాశాలలో విధ్యార్థుల ప్రవేశాలను పెంపోందించాలని న్యాక్ అక్రిడేషన్ పొందాలని అధ్యాపకులు అందరం కుడా ఆధుని సాంకేతిక పరిజ్ఞానం సాయంతో విద్యార్థులకు భోదించాలని,విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపోందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ డా.యమ్. బుచ్చయ్య,వైస్ ప్రిన్సిపాల్ డా. యస్.పద్మ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు.

---

# నంద్యాలలో వైసీపీ గెలుపును ఆపలేరు

### – మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలలో ఎంత మంది కలసి వచ్చినా వైసీపీ గెలుపును ఆపలేరని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కౌన్సిలర్ కలాం బాష ఆధ్వర్యంలో 7వ వార్డు



ఫరూక్ నగర్ నుండి దాదాపు 100 కుటుంబాలు టీడీపీ నుండి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీని వీడి వైసీపీలో చేరడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చి వారికి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేశారన్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నంద్యాల నియోజకవర్గంలో నాడు-నేడుతో పాఠశాలలను, ప్రజలకు కావాల్సిన నూతన పార్కులను, మంచినీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు 21 సంవత్సరాలు అధికారం అనుభవించి ప్రజలకు ఒక్క మంచి పనికూడా చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీని వీడి వైసీపీ పార్టీలోకి చేరిన ఖాన్, ఇలియాస్, గులాం హుసేన్, మహమ్మద్ హుసేన్, ఇంతియాజ్, దాదా బాష, సికిందర్, సలేహా, జుబేర్, హనీఫ్, కలాం, అక్తర్, సమీర్, రెహమాన్, రాహుల్ ఖాజా, ఇమ్రాన్, హుసేన్, సలీమ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**11వ వార్డు టీడీపీ నుంచి వైసీపీలో చేరిక**

పదకొండవ వార్డు కౌన్సిలర్ తమీమ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, మాజీ ఏపీపీఎస్సి మెంబర్ డాక్టర్ నౌమాన్ సమక్షంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆకర్షితులైన ప్రతి ఒక్కరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాలలో యువకుడైన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి తన శక్తివంచన లేకుండా నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. స్వంత నిధులతో సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారన్నారు. ప్రజలు సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు వైఎస్సార్సీపీ కౌన్సిలర్ తబ్రేజ్, పార్టీలో చేరిన వారు తదితరులు ఉన్నారు.

## వైభవంగా ముగిసిన సద్గురు సాయిబన్నదాద ఉరసు ఉత్సవాలు



సాయిబన్నదాద దర్గా ముఖద్వారం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:**
హొళగుందలో భగీరథి తీరంలో కొలువైన సద్గురు మేల్‌మరే సాయిబన్నదాద ఉరసు ఉత్సవాలు శనివారం జియారత్ కార్యాక్రమాలతో వైభవంగా ముగిసాయి. మూడు రోజుల పాటు జరిగిన ఉరసు ఉత్సవాలకు భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు వచ్చి దాదకు ప్రత్యేక పూజలు,ఫాతేహాల్ కార్యాక్రమాలను నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్గాలో భక్తుల సందడి నెలకొంది. ఉరసు ఉత్సవాల సందర్భంగా కన్నడ నాటక ప్రదర్శనాలు,సాంస్కృతిక కార్యాక్రమాలు జరిగాయి. ఉత్సవాలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పెద్దయ్యనాయుడు పోలీసు బందోబస్తును నిర్వహించారు.

## హొళగుందలో టీడీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం



ఒకట వార్డులో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:**
హొళగుందలోని ఒకట వార్డులో టీడీపీ నాయకులు శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు,ఆలూరు స్థానం ఎమ్మేల్యే అభ్యర్థి వీరభద్రగౌడలకు సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వేయించి అత్యధిత మెజార్టితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ క న్వీనర్ తిప్పయ్య,సీనియర్ నాయకుడు ఈడిగ గోవిందగౌడ్,ముస్లీం మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆదాం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే అధికారంలోకి చంద్రబాబు రావాలని అన్నారు. ఆయన వస్తే సూపర్ పథకాలను అమూలు చేస్తారని ప్రతి ఒక్క పేదలకు అందించి ఆదుకుంటారని ఓటర్లకు భరోసా ఇచ్చారు. కార్యాక్రమంలో నాయకులు ఎర్రిస్వామి,దుర్గప్ప,వీరనగౌడ,రాజన్న,బసవ,రాము,హనుమంతు,సాయిబేస్,లక్ష్మన్న, జెంగాలి రామాంజుని,బిజేపీ నాయకులు మహేశ్,ఉలిగెన్న,జనసేనా నాయకులు,కార్యాకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల జిల్లాలో ప్రశాంతంగా పాలిసెట్-2024 పరీక్ష నిర్వహించినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ పాలిసెట్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ప్రవేశాల కొరకు పాలిసెట్ పరీక్షను ఉదయం 11గంటల నుంచి 1గంట వరకు నిర్వహించగా 4181మంది దరఖాస్తు చేసుకోగా 3716మంది హాజరయ్యారన్నారు. శ్రీశైలం కేంద్రంలో 152మందిలో 128మంది, బేతంచెర్లలో 1143మందిలో 1012మంది హాజరయ్యారు. నంద్యాల జిలీల్లాలో 5476మంది దరఖాస్తు చేసుకోగా 4857మంది హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 88.7శాతం హాజరయ్యారు. ఇందులో బాలురు 90శాతం, బాలికలు 85.8శాతం హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.



పాలిసెట్‌కు పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

# అభివృద్ధి కావాలంటే బాబు కావాల్సిందే

**దేవనకొండ మేజర్ న్యూస్**
మన రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కావాల్సిందేనని టిడిపి ఆలూరు అభ్యర్థి వీరభద్ర గౌడ కుమారుడు గిరి మల్లేశం,జనసేన ఇన్చార్జీ వెంకప్ప,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్,బిజెపి మండల కన్వీనర్ బోడా రవి కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మండల ఫరిదిలోని పాలకుర్తి,ఐరన్‌బండ బి సెంటర్,గుమ్మరాళ్ల గ్రామాలలో ఇంటింటికి తిరిగి బాబును మళ్లీ రప్పిద్దాం అంటూ టిడిపి పాలనలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి నవ రత్నాలు పేరుతో నవ మోసాలు చేస్తూ పాలన సాగించారన్నారు. ఆయన పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు వైకాపా అభ్యర్థుల ఓటమే ధ్యేయంగా రానున్న ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇందులో బాగంగా ఆలూరులో టిడిపి




ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు జగన్మోహన్ రెడ్డి బూటకపు మాటలు నమ్మకుండా తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్ర నాయుడు,బడిగింజల రంగన్న,మల్లికార్జున గౌడ్, కప్పట్రాళ్ల మల్లికార్జున,మలకన్న,మల్లికార్జున రెడ్డి,రాజాసాహెబ్, వీరాంజనేయులు,పెద్దయ్య,సరోజమ్మ చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోతో ప్రతి కుటుంబానికి రెట్టింపు లబ్ధి

-ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- రెండో రోజు మండలంలో ఎన్నికల ప్రచార హోరు
- లబ్ధి చేకూర్చినట్లయితేనే మద్దతు ఇవ్వండి



వెంగళరెడ్డిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :-**
జగనన్న విడుదల చేసిన మ్యానిఫెస్టో వల్ల ప్రతి ఇంటికి రెట్టింపు లబ్ది చేకూరుతుందని శ్రీశైలం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బి.కోడూరు, వెంగళరెడ్డిపేట, కడమలకాల్వ, ఈర్నపాడు, శింగవరం, మణికంఠాపురం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి, రాష్ట్ర వైసీపీమహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డాక్టర్ శశికళారెడ్డి పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతి కుటుంబానికి అదనపు లబ్ది చేకూరుతుందన్నారు. మ్యానిఫెస్టో తమకు ఒక బైబిల్, ఒక ఖురాన్, ఒక భగవద్గీతతో సమానమని తమ నాయకుడు చేసే పనులనే మ్యానిఫెస్టోలో పొందుపరచారన్నారు. టీడీపీ,జనసేన, బీజేపీ కూటమిలతో ముస్లీంల రిజర్వేషన్లు ప్రమాదంలో పడిందని కూటమికి మద్దతు తెలిపితే ముస్లీంలు నిలువుదోపిడీకి గురవుతారన్నారు. పల్లెల్లో పార్టీలకతీతంగా కులాలకు, మతాలకు భేధం లేకుండా సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు అందించామని క్రొత్త మ్యానిఫెస్టోతో సంక్షేమాలలో ఇంకా అధికంగా లబ్ది చేకూరేలా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేశామన్నారు. కల్లుబొల్లి మాటలు చెప్పి అమలు కాని హామీలతో టీడీపీ కూటమి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. నియోజకవర్గంలో రైతులకు, ప్రజలకు అండగా ఉన్నానని ఆదరిస్తే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని మళ్లీ చేసి నిరూపిస్తామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే శిల్పాను వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీదేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంగళరెడ్డిపేట సర్పంచ్ పల్లె నాగమణి, భర్త పల్లె సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల రమణ, రాగాల బాబులు, జేసీఎస్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ డి. వెంకటరామిరెడ్డి, సోమయాజులపల్లె చక్రపాణి, ఎంపీటీసీ రామయ్య, ఈర్నపాడు గోపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, నాగేంద్రారెడ్డి, లింగాపురం తిరుపంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడమలకాల్వలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

# టీడీపీతోనే ముస్లింల అభివృద్ధి : బుడ్డా శైలజ

- బుడ్డాకు ఓటువేయాలంటూ బుడ్డా శైలజ ప్రచారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
బడుగు బలహీన వర్గాలతో పాటు ముస్లీం మైనార్టీల అభివృద్ధి జరగాలంటే ఒక్క టిడిపితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఓటువేసి వేయించి గెలిపించాలని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సతీమణి బుడ్డా శైలజ అన్నారు. శనివారం పస్పిల్‌మున్నా ఆధ్వర్యంలో ముస్లీం మహిళలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బుడ్డా శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన వైసిపి ముస్లీంలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలోనే అభివృద్ధి అంటూ జరిగిందంటే అది టిడిపి హాయంలోనే అని, రంజాన్, షాది తోఫాలతో పాటు ముస్లీంలంతా తన కుటుంబ సభ్యులుగా భావించి వారి అభివృద్ధికి కృషి చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. వైసిపి పాలన ప్రజలందరూ చూశారని, అరాచక పాలనతో విసుగు చెంది టిడిపిలోకి వదలా వచ్చి చేరుతున్నారని అన్నారు. ఓటమి భయంతో వైసిపి మూకలు టిడిపి అధికారంలోకి వస్తే ముస్లీంల రిజర్వేషన్‌ను రద్దు చేస్తుందని, బిజెపితో పొత్తు ముస్లీంలకు ముప్పు అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఇప్పుడు బిజెపితో పొత్తులోనే ఉందనే విషయం మీ అందరికి తెలుసునని అన్నారు. బుడ్డాను మీ అందరి ఆశీస్సులు ఉండాలని, మీ ఆశ్వీరాదించి అఖండ మెజార్టీతో గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును వేసి వేయించి శ్రీశైలం నియోజకవర్గ ప్రలకు సేవ చేసే భాగ్యాన్ని తన భర్త బుడ్డాకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముస్లీం మహిళలతో మాట్లాతున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి సతీమణీ బుడ్డా శైలజ

# బాబు సూపర్ సిక్స్ మోసాల పాలన మనకొద్దు



★ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటా
★యువతకు ఉద్యోగ కల్పనే నా ప్రదాన లక్ష్యం
★చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తా
★జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి
★ తనతో పాటు బివై రామయ్యను గెలిపించాలి
★వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**

2014 లో అధికారం చేపట్టేందుకు అమలు చెయ్యలేని 600 హామీలు ఇచ్చిన బాబు..అధికారంలోకి వచ్చాక ఎన్నికల మెనిఫెస్టోనే అడ్రస్సు లేకుండా చేశారు అలాంటి వారు మళ్ళీ సూపర్ సిక్స్ పథకాల పేరుతో మరోమారు మోసం చేసేందుకు మీ ముందుకు కూటమి కట్టుకుని వస్తున్నారని వారు చెప్పె మాటలు వినకండి ఇచ్చిన మాట మీద నిలబడే మన జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి అంటే ఈ నెల 13 వతేదిన రెండు సార్లు ఫ్యాన్ గుర్తుల‌పై నొక్కి ఓటెయ్యండి ఎమ్మిగనూరులో అభివృద్ధి అంటే ఏమిటో చూయిస్తా.. యువతకు ఉద్యోగ కల్పన దిశగా అడుగులేస్తా.. పేదలను ఆదుకుంటా.. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అంటూ ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి బుట్టా రే ణుక మ్మిగనూరు ప్రజలకు బరోసానిచ్చారు. శనివారం నందవరం మండలంలో మాచాపురం, పూలచింత, కనకవీడు కె. పేట, మిట్టసోమాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్డు షోలు నిర్వహించారు. అక్కడ ఆమెకు ప్రజలు, నాయకులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 58 నెలలు జగనన్న అందించిన పాలన బంగారు బాతుగుడ్డు లాంటిదని.. పేదలను ఆర్థికంగా ఆదుకునే సంక్షేమ పలాలలతో నెలనెల ఏదో ఒక సంక్షేమ పథకం పేదల ఖాతాల్లో వేసి బంగారు బాతుగుడ్డులా అందిచారు.. ఆలాంటి బాతు లాంటి జగనన్నను కాదని కాలితో తన్నె దున్నపోతుల పాలన ఎందుకు తెచ్చుకోవాలో అర్థం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. మనల్ని దోచుకునే చంద్రబాబు లాంటి గుంటనక్కల పాలన అవసరమా.. పేదల పక్షపాతి జగనన్న కావాలో ఆలోచించుకోవాలంటూ సూచించారు. ప్రతి గ్రామంలో నెలకుంటున్న తాగునీటి సమస్యకు శాస్వత పరిష్కారం చూపుతా, సాగునీటి పథకాలకు ప్రాదాన్యత ఇస్తా రైతన్నలను ఆదుకుంటా .. పల్లె అభివృద్ధి బాటనే నా పాలనకు రాచబాట వేస్తా అన్నిరు బుట్టా రేణుక .. అంతకు ముందు ప్రచార రథంపై నుండి వైకాపా నాయకలు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, బిఆర్ బసిరెడ్డి, కనకవీడు లక్ష్మికాంతరెడ్డి, ముగతి విరుపాక్షిరెడ్డిలు మాట్లాడుతూ ఇక్కడి ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆశీర్వచనాలతో మన బుట్టా రేణుకను వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకగా అందించడం మనముందున్న కర్తవ్యం అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా పేదల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తన ఆస్తులు పెంచుకునేందుకు గుంట నక్కలా పాలన చేపట్టి స్కాంల వీరుడనే బిరుదు సాదించుకున్నారని విమర్శించారు. జగనన్న పాలన రెండేళ్లు కరోనా మహమ్మారితో పోరాడారని నాడు పాలనా పరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు నిలబడి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలా అందించారు, కేవలం మూడేళ్లు మాత్రమే కుదుటపడేలా ఆర్థిక సంస్కరణలతో పాలన అందిస్తూ ముందుకు పోయ్యారని ఇది ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా మరో ఐదేళ్లు ముందుకు పోవాలంటే ఫ్యాన్ ప్రభంజనం ప్రతి గడపన కనిపించాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఎవరికి ఓటు వే శారని జగనన్న చూడకుండా సచివాలయ, వాలెంటీర్ వ్యవస్థతో కుటుంబాలను ఆదుకున్నా ఘనత ఉందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాల్లో బాగస్వాములను చెయ్యడం జరిగిందన్నారు. టిడిపి వారి మాదిరి జన్మభూమి కమిటీలతో దోచుకొని దాచుకోలేద ని ఆరోపించారు. జగనన్న సంక్షేమం అందిస్తే రాష్ట్రం ఆర్థికంగా చితిపోతుంది అన్న వారు మేము సంక్షేమం అందిస్తాం అని ఈ ఎన్నికల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు . ముందున్న ఎన్నికల్లో జగనన్న సిఎం కావాలన్నదే సంకల్పంగా ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పేట శ్రీనివాసరెడ్డి నదికైరవాడి చాంద్‌బాషా, కృష్ణమూర్తి, కోటేష్, సురేష్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం

– ఆడబిడ్డగా ఆదరించి గెలిపించండి
– కూటమికి అధికారం...భవిష్యత్తుకు బంగారం
– వైకాపా పాలన దోపిడీ...దౌర్జన్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

మన భవిష్యత్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బట కావాలంటే త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కూటమికి అధికారంలోకి తీసుకుని రావాలని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలు పిలుపునిచ్చారు. శనివారం పద్మావతినగర్‌లోని కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నెరవాటి నందబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్ , మాజీ కౌన్సిలర్ నాగరాజు తదితరులు హాజరయ్యారు. అనంతరం కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నెరవాటి నందబాబు, వారి కుమారుడు రోహిత్‌లతో పాటు 50మంది టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించిన ఫరూక్, బైరెడ్డి శబరిలు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు మేలు ఏమి లేదన్నారు. దోచుకో...దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్ డీయే కాటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణకు అభివృద్ధి అని భ్రమకల్పించిన శిల్పా కుటుంబానికి కళ్లు తెరిపించేలా తాము అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. నంద్యాల ఎమ్మెల్యే నిధులను సంక్షేమంగా వినియోగించకపోగా నగర పాలక సంస్థ సాధారణ నిధులతో మన నంద్యాల నగరంలో అనాలోచిత పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాజకీయ కుటుంబాల నుంచే నేను, ఫరూక్‌లు వచ్చామని రాజకీయ వ్యాపారం కాకుండా మా రెండు కుటుంబాలు ప్రజాసేవ చేస్తున్నాయని మానాన్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాయలసీమ అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వివరించారు. తాను వైద్య విద్య పూర్తి చేసి కర్నూలులో డయాగ్నటిక్ సెంటర్ ప్రారంభించి వేల రూపాయల విలువ గల వైద్య పరీక్షలు నిరుపేదలకు ఉచితంగా అందించానని గిరిజన గూడెంలలో దళిత కాలనీలలో మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన మందులు కూడా పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర బీజేవైం అధ్యక్షురాలుగా పనిచేశానని జిల్లాపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని తనను ఎంపీగా గెలిపిస్తే నంద్యాల పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, బలిజ సంఘీయులు, కాటన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

# జగనన్న ఆశయసాదనలో పయనిద్దాం

★ వైసిపి తీర్థం పుచ్చుకున్న చిన్ననెలటూరు ఎంపిటిసి
★ గోనేగండ్ల మండలంలో టిడిపికి ఉన్న ఒక్క ఎంపిటిపి ఔట్
★ కనకవీడు నుండి టిడిపి నాయకులు 300 మంది చేరిక
★ ఆగని వలసల పర్వం.. బుట్టా శిభిరంలో ఆనందం



పార్టీలో చేరిన వారితో బుట్టా దంపతులు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**

జగనన్న ఆశయసాదనలో మనందరం పయనిద్దాం.. రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం సమృద్ధిగా చేరాలంటే ముందున్న ఎన్నికల్లో వైసిపి గెలుపును సాదించితీరాలి అంటూ ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యలయంలో గోనేగండ్ల మండలంలో ఒక్క ఎంపిటిసి గెలిచి ఉన్నది కూడా ఖాలీ అయ్యింది.. చిన్ననెలటూరు ఎంపిటిసి భక్తుల ఈరమ్మతో పాటు 80 కుటుంబాలను మండల కో –ఆప్సన్ మెంబర్ రహూఫ్ ఆద్వర్యంటో బుట్టారేణుక పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. దీంతో టిడిపికి ఉన్న ఒక్క ఎంపిటిసి కూడా దూరమైంది.. చేరిన వారిలో పరమేష్, గొల్లగోపాల్, గొల్ల వెంకటేష్, మునిస్వామి, రాముడులు ఉన్నారు. నందవరం మండలం నాయకులు కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, శివారెడ్డి గౌడుల ఆద్వర్యంలో కనకవీడుకు చెందిన టిడిపి నాయకులు పెద్ద ఈరన్న తో పాటు 300 మంది వైకాపా తీర్థంమ పుచ్చుకున్నారు. జగన్నాథ్, సారాయి పెద్ద ఈరన్న. చిన్న ఈరన్న, మల్లికార్జున, వడ్డె ఈరన్న, వీరేష్, శేఖర్, లు చేరిన వారిలో ఉన్నారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.భారీ ఎత్తున వైకాపా తీర్థం తీసుకుంటున్న నేపద్యంలో బుట్టా విభిరంలో ఆనందోత్సవాలతో నిండుకుంటుంది.. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంతప్ప, మండల నాయకులు పాల్గొన్నారు.

# బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీలో చేరిక



బైరెడ్డి సమక్షంలో చేరిన శ్రీనివాసులు, ప్రతాప్, తదితరులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

నంద్యాల నూనెపల్లెకు చెందిన పెరుమాళ్ళ శ్రీనివాసులు, ప్రతాప్, బొల్లిపల్లి వెంకటరమణ, నరసింహ, రేణుకుమార్, కందుల కుమార్, అంకయ్య, రఫీలు శనివారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో బైరెడ్డి శబరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బైరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని జగన్ పాలనకు విముక్తి పలికే రోజులు కేవలం రెండు వారాలే అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంచి పాలన ప్రజలకు అందుతుందన్న ధీమా ఆమె వ్యక్తం చేశారు. టీడీపీ కండువాలు వేసి బైరెడ్డి శబరి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# కోవెలకుంట్లకు చెందిన 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో కోవెలకుంట్ల పట్టణానికి చెందిన షేక్ నూర్ అహ్మద్ కోగిల మునేంద్ర, కంబగిరి, తెలుగు తిరుపాలు, శేఖర్, మహమ్మద్, కంప్యూటర్ బాషతోపాటు 20 కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీలో చేరారు. వారికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసీ జనార్ధన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని వైకాపా అరాచక పాలన నచ్చకే టీడీపీలో చేరుతున్నారని త్వరలో జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోబోతున్నామని ఆయన తెలిపారు.



కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసీ

సూర్య

ఆదివారం | 28 ఏప్రిల్ 2024

## కూటమికి కుళ్ళు రాజకీయం చెయడం తప్పా పని చెయడం తెలియదు

★ వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి



ఎల్లార్తిలో షాషావలితాతను ద ర్శించుకున్న నాయకులకు తాతల చిత్రపటాలను అందించిన దృశ్యం



అవ్వా నీ ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటున్న విరుపాక్షి



గామంలో గడప గడప ప్రచారం చేస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

టీడీపీ కూటమికి కుళ్ళు రాజకీయం చెయడం తప్పా పని చెయడం తెలియదని..ఆదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒకే పార్టీ ఒకే జెండాతో భరిలో దిగారని ప్రజలకు పనిచేయడం తెలుసు అంటు ఆలూరు వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు.శనివారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలితాతలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆయనతో పాటు వైకుంతం మల్లికార్జున,శశికళ కృష్ణమోహన్,మసాల పద్మజలకు సత్కరించి తాతల చిత్రపటాన్ని అందించారు.అనంతరం గ్రామంలో పర్యటించి గడప గడప కార్యాక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేశారు.ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మెనిఫేస్టోను విడుదల చేశారని మహిళలకు చైయూత పెంచారని,అమ్మవడి,రైతు భరోసాను పెంచుతూ ప్రతి ఒక్కరకి సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తారని చెప్పారు.మరోసారీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసి నన్ను ఎమ్మేల్యేను గెలిపించాలని మీకు రుణపడి ఉంటానని ఓటర్లను అభ్యర్థించారు.సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ మరోసారీ ప్రజలను మోసం చేస్తుందని చెప్పారు.అనంతరం మండలంలోని బీజీహళ్లి,చిన్నహ్యాట గ్రామాలో కూడా ప్రచారం చేశారు.కార్యాక్రమంలో సోదరుడు శ్రీరాములు,తనయుడు చంద్రశేఖర్,నాయకులు నర్సారెడ్డి,రాజశేఖరేరెడ్డి,అశోక్‌రెడ్డి,మల్లికార్జున,దర్గప్ప, గిరి,రవి స్వామి, ఈరన్న,రంగస్వామి,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయలేని జగన్ మేనిఫెస్టో

**సైకిల్ గుర్తుపై ఓటు వేద్దాం....రాక్షస పాలనను తరిమేద్దాం... మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**డోన్, మేజర్‌న్యూస్ః**

జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు మేలు చేయలేనిదని, త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో డోన్ నియోజకవర్గంలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాక్షస పాలనను తరిమేద్దామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. మండల పరిధిలోని మల్లియాల, సీసంగుంతల, చిన్నమల్కాపురం గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, నియోజకవర్గ టిడిపి యువనేత ధర్మారం మన్నె భరత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు గ్రామ ప్రజలను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇచ్చిన మేనిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందన్నారు. జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రజలకు మేలు చేసే విధంగా లేదన్నారు. తెలుగుదేశం పార్టీ బీసిలకు చేసిన సేవలను పథకాలను ప్రవేశపెట్టినప్పుడు బీసిలందరూ ఎంతో అభివృద్ధి చెందారని, అదే వైకాపా ప్రభుత్వం వచ్చాక బీసిల పథకాలను అన్నింటినీ రద్దు చేసి కోలుకోలేని దెబ్బ కొట్టాడని ఆరోపించారు. అందువలన ప్రతి ఎస్సి, ఎస్టి, బీసి, మైనార్టీ వర్గాలందరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిట్ట కథలు చెబుతున్నాడని, ఆయన్ని ఇంటికి పంపి తీరుతానన్నారు. డోన్‌లో గెలిచి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అలాగే



కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన 100 కుటుంబాలు

కమలాపురం గ్రామ సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో కోట్ల సుజాతమ్మనగర్ కాలనీకి చెందిన 100 కుటుంబాలు టిడిపి కండువాలు కప్పుకున్నారు. అదే విధంగా కోట్లను గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె కోట్ల నివేదితరెడ్డి చిన్నమల్కాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల టిడిపి నాయకులు పెద్ద తిమ్మయ్య, చిన్నతిమ్మయ్య, జి.తిమ్మయ్య, సుధాకర్‌రెడ్డి, రామాంజినేయులు, మోకు మద్దయ్య, వలసల బాలుడు, కమలాపురం దిలీప్‌రెడ్డి, సీసంగుంతల టిడిపి నాయకులు శివరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవిందు, శివ నాగిరెడ్డి, లక్ష్మయ్య, లక్ష్మికాంత్, వెంకటరాముడు, మల్లియాల నాయకులు ప్రహ్లద, రామలింగడు, చిన్న నరసింహుడు, నాగశేషు, నాగయ్య, సీసంగుంతల బబ్లూయాదవ్, మద్దిలేటిస్వామి, మాదన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుగ్గన అభ్యర్థిత్వంపై న్యాయపోరాటం చేస్తాం

**టిడిపి నాయకులు**

**రిటర్నింగ్ అధికారి నిర్ణయం ఏకపక్షమే....**

**టిడిపి లీగల్‌సెల్ న్యాయవాదుల వెల్లడి**

**ఫారం-2 ఏ లోని కాలమ్స్ ఖాళీలు అన్ని పూరించలేదు...**

**పూర్తి సమాచారం ఇవ్వకపోతే నామినేషన్ పత్రాలు తిరస్కరణ**

**ఎస్‌ఫర్ బుక్ కాండెట్ 54, 55, 56 నిబంధన ప్రకారం**

**నామినేషన్ పత్రాల్లో ఆస్తులను సక్రమంగా కనపరచలేదు**

**రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌తో పాటు,**

**కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం....**

**డోన్, మేజర్‌న్యూస్ః**

రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అభ్యర్థిత్వంపై రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామని టిడిపి లీగల్‌సెల్ న్యాయవాదులు శ్రీనివాసభట్టు, కోట్ల హరిశ్చంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాది టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్‌లు స్పష్టం చేశారు. శనివారం స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా శుక్రవారం రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి ఇరు పార్టీల నామినేషన్ల పరిశీలనలో వ్యవహరించిన తీరు సరైనదికాదన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి నామినేషన్‌ను ఆమోదించిన తరువాత బుగ్గన నామినేషన్ పరిశీలించారని, ఎన్నికల నిబంధన ప్రకారం ఫారం-26 ఏ లోని కాలమ్స్ అన్ని పూర్తి చేయకుండా, సమాచారాన్ని ఇవ్వకపోయినా నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురౌతాయని



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి లీగల్ సెల్ న్యాయవాది, టిడిపి నాయకులు

స్పష్టం చేసినట్లు వివరించారు. అదే విధంగా ఎస్ ఫర్ బుక్ కాండేట్ 54, 55, 56 నిబందన ప్రకారం నామినేషన్ పత్రాల్లో ఎక్కడ కూడా ఆస్తులను సక్రమంగా కనబరచలేదని ఫిర్యాదు చేశామని తెలిపారు. బుగ్గన దాఖలు చేసిన నాలుగు నామినేషన్లు కూడా ఒకే విధంగా ఉండడంతో వెంటనే రద్దు చేయాలని కోట్ల తరపున నామినేషన్ల పరిశీలనకు వెళ్ళిన తాను, సీనియర్ న్యాయవాది భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశామని వివరించారు. ఆస్తుల వివరాలు పూర్తిగా ఇవ్వలేదని స్వతంత్ర అభ్యర్థి రవికుమార్ ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ ఫిర్యాదుల విషయంలో ఎలాంటి విచారణ లేకుండా రిటర్నింగ్ అధికారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని బుగ్గన అభ్యర్థిత్వాన్ని ఆమోదించారని విమర్శించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. అంతేగాక రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వారు వివరించారు. ఈ సమావేశంలో న్యాయవాది జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు వెంకటనాయునిపల్లె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైపీపీనీ వీడి టీడీపీలో చేరిన

# అవుకు పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు

**అవుకుమేజర్,న్యూస్ః**

అవుకు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కొద్ది రోజుల క్రితం వైసీపీని వీడి టీడీపీలో చేరిన పత్తి నాగకుళాయి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పత్తి చిన్న కులాయి, పత్తి రామలక్ష్మమ్మ, పత్తి సుభద్ర, పత్తి దీక్షిత, పత్తి కీర్తన కుమారి, పత్తి రాజకుళాయి, పత్తి సీతాలు, పత్తి షాది కుమార్, పత్తి జై కుమార్, పత్తి పెద్ద కొళాయి, పత్తి నారాయణ, పత్తి మహేశ్వరీ, గొడుగు నంది, గొడుగు పుల్లయ్య, గొడుగు పెద్ద పుల్లయ్య, తుపాకులు వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి వెంకటరమణ, ఈదుగ రాజకుమార్, ఎరుకలు సురేష్, మాదిగ రాజు, దాడి శ్రీను, దాడి వెంకటేశ్వర్లు, దాడి పుల్లయ్య, శ్రీను, లక్ష్మి, నందిపాడు, గోవిందు, నందిపాడు మహాలక్ష్మి, నీలి మురళి తదితరులు వైసీపీని వీడి బీసీ జనార్ధన్ రెడ్డి గారిపై నమ్మకంతో టీడీపీలో చేరడం జరిగింది. వారికి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



టీడీపీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి

# ఎన్నికల ప్రచారంలో శిల్పా ప్రచారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు శిల్పా చక్రపాణి రెడ్డి మేలు చేశారని నమ్మితే, శిల్పా ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తాడని, మళ్లి శిల్పాను గెలిపించుకుంటేనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమని భావిస్తే మళ్లి ఓటువేసి వేయించి గెలిపించాలని శిల్పా కుమారుడు కార్తీక్ రెడ్డి, కోడలు మాన్విత, సతీమణీ భాగ్యలక్ష్మి, కుమార్తె శ్వేతలు ముమ్మరం ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శిల్పా కుటుంబ సభ్యులు ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. వైసిపి ప్రభుత్వం అందించిన , అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు నియోజకవర్గానికి శిల్పా చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలకు నెమరువేస్తు ప్రచారంలో ముమ్మరం చేస్తున్నారు. శిల్పా గెలుపుకోసం కుమారుడు శిల్పా కార్తీక్ రెడ్డి, సతీమణి భాగ్యలక్ష్మి, కోడలు మాన్విత, కుమార్తె శ్వేతలు తమదైన శైలిలో శిల్పా గెలుపుకోసం ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాల ప్రజలకు ,


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా సతీమణి భాగ్యలక్ష్మి

– శిల్పాను గెలిపించాలంటూ కార్తీక్, మాన్విత దంపతులు
– భర్తను గెలిపించాలంటూ శిల్పా సతీమణి భాగ్యలక్ష్మి, కూతురు శ్వేత


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా కుమార్తె శ్వేత రెడ్డి

కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా తెచ్చిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్య వచ్చినా, ఎవ్వరు ఆపదలో ఉన్నా అరక్షణంలో అక్కడ ప్రత్యక్షమై ఆ కుటుంబంలో ఒకరిగా అండగా నిలిచి సేవాకు మారుపేరుగా నిలిచిన శిల్పాను గెలిపించాలని కోరారు. శిల్పా వస్తే మా బతుకులు బాగుంటాయని నమ్మితేనే ఓటు వేసి వేయించి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. శిల్పా మేలు చేశాడు కాబట్టే ధైర్యంగా మీ వద్దకు వచ్చి ఆశీర్వదించాలని కోరుతున్నామని, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పాను, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుది అధికార దాహం

– జగన్‌పై అసత్య ప్రచారాలు
– ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
చంద్రబాబుకు అధికార దాహం పట్టుకుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. గడచిన ఐదేళ్ళలో నంద్యాలను అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. శనివారం ఆయన 26,27వ వార్డులు దేవనగర్, శ్యామ్‌నగర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీ అధికారంలోకి రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. అమ్మ ఒడి, రైతులకు పెట్టుబడి సాయం, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత ఇలా సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. నవరత్నాలతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపారన్నారు. సంక్షేమ పాలన కోసం వైసీపీని ఆదరించి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మెన్ పిపి నాగిరెడ్డి, వైస్ చైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ దిలీప్, మద్దిలేటి, ముర్తుజా, మా బాష, ఇస్మాయిల్, శాలి, అశోక్, దాదా , మునిస్వామి, కో ఆప్షన్ సభ్యురాలు శోభారాణి, కార్తీక్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జి బాష, ఇమ్మానియేల్, మట్టయ్య, కారు రవి, కిరణ్, శాంతయ్య, శ్రీను, ఈశ్వర్, కరీముల్లా, ఇర్ఫాన్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**ప్రతి గడపకు సంక్షేమ పథకాలు**
**–నంద్యాల అభివృద్ధికి బాటలు వేసిన ఎమ్మెల్యే**
**– శిల్పా మహిళా బ్యాంక్ ఛైర్‌పర్సన్ శిల్పా నాగినిరెడ్డి**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించిందని శిల్పా మహిళా బ్యాంక్ ఛైర్‌పర్సన్ శిల్పా నాగినిరెడ్డి అన్నారు. అర్హులైన వారంద రికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌కు దక్కుతోందని అన్నారు. నంద్యాల అభివృద్ధికి ఎమ్మెల్యే శిల్పా రవి బాటలు వేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శనివారం 17వ వార్డు విశ్వనగర్‌లో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ సుబ్బలక్ష్మి, ఇంచార్జి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డులో సంక్షేమం సంతృప్తి స్థాయిలో ఉందన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. ఐదేళ్లలో ఎమ్మెల్యే రవి నంద్యాలను నందనవనం చేశారన్నారు. 21 ఏళ్లు అధికారంలో ఉన్న ఫరూక్ నంద్యాలకు చేసింది ఏమీ లేదన్నారు. ఆయనకు పదవులు మాత్రం లభించాయని ఎద్దేవా చేశారు. అభివృద్ధి గురించి మేము మాట్లాడుతుంటూ వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన పెద్దరికానికి వదిలేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నాగినిరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న కౌన్సిలర్, వార్డు ఇన్‌చార్జి

**జగనన్నతోనే సంక్షేమ రాజ్యం – ఎమ్మెల్యే సోదరి శిల్పారెడ్డి**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని ఎమ్మెల్యే సోదరి శిల్పా రెడ్డి అన్నారు. శ నివారం ఆరవ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ పురందర్, మాజీ కౌన్సిలర్ భీముని పల్లె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు అడుగడుగున నీరాజనం పలుకుతున్నారన్నారు. సంక్షేమ, అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చాక రెండేళ్ళు కరోనాతో కోల్పోయామన్నారు. మూడేళ్ళలో అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజల వద్దకు పాలనను తీసుకొని వచ్చామన్నారు. ప్రజలు కరోనాతో అల్లాడుతుంటే ఒక్క టీడీపీ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి నంద్యాల ప్రజలకు కూరగాయలు, పండ్లు సొంత నిధులతో అందించారన్నారు. కరోనాతో ఇబ్బంది పడుతున్న వారితో మాట్లాడుతూ ధైర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన కోరుమాన్‌పల్లి గ్రామ వైసీపీ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిసీ జనార్ధన్ రెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**
కొలిమిగుండ్ల మండలం కోరుమాన్‌పల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సుంకర గోవర్ధన్, సుంకర చిన్న కొండయ్య, సుంకర గోవిందు, గణపరెడ్డి సుబ్బయ్య, మల్లికార్జున, రమేష్, టైలర్ కొండయ్య, శేఖర్ తదితర కుటుంబాలు వైసీపీని వీడి బిసీ జనార్ధన్ రెడ్డిపై నమ్మకంతో టీడీపీలో చేరడం జరిగింది. వారికి బిసి జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు అకర్షితులై మరియు బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బిసి జనార్ధన్ రెడ్డితోనే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాగిశెట్టిపల్లె గ్రామ వైసీపీ నాయకులు


పార్టీలో చేరిన వారితో బిసీ జనార్ధన్ రెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**
కొలిమిగుండ్ల మండలం నాగిశెట్టిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఓబుల్ రెడ్డి గారి బాలిరెడ్డి, ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండం నాగిశెట్టిపల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి బిసీ జనార్ధన్ రెడ్డిపై నమ్మకంతో టీడీపీలో చేరడం జరిగింది. వారికి బిసి జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు అకర్షితులై మరియు బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బిసి జనార్ధన్ రెడ్డితోనే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 138వ మే డేను జయప్రదం చేయండి .. ఏఐటీయుసి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః**
138వ మే డే వేడుకలను కార్మికులు, కర్షకులు ఉమ్మడి కలిసి వచ్చి జయప్రదం చేయాలని ఏఐటీయుసి నాయకులు మాధవస్వామి, యేసయ్యలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏఐటీయుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కర్నూలు జిల్లా ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా దేశంలో పెట్టుబడిదారులు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో రోజుకి 18 నుండి 20 గంటలు పనిచేయించుకునే వారని, కార్మికుల యజమాన్యాలకు వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్లతో 1886, మే 1వ తేదిన అమెరికా దేశంలోని చికాగో నగరంలో హై మార్కెట్ దగ్గర వేల సంఖ్యలో కార్మికులు ఐక్యంగా పెద్ద ప్రదర్శన నిర్వహించారు. ఆనాటి కార్మికుల శ్రమనే నేడు ఎనిమిది గంటల పని దినాలుగా చేయడం జరిగిందన్నారు. కావున మే డే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు ఈశ్వరయ్య, చంద్రశేఖర్, కోకిల నాగరాజు, బషీర్, చంద్రశేఖరప్ప, గిరిబాబు, రాఘవేంద్ర, రాము, మబుల్‌భాష, నాగమద్దయ్య, భాష, అనీల్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయుసి నాయకులు

## ఆంధ్రప్రదేశ్ యువతను నట్టేట ముంచిన జగన్



మాజీ ఎమ్మెల్యే బిసికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

ఆంధ్రప్రదేశ్ యువతను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నట్టేట ముంచాడని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని వేణుగోపాల్ తోట , నాలుగు స్థంభాల గుడి ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1వ తేదీన ఇంటి వద్దనే ఫించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి కుట్ర పూరితంగా పెన్షన్లు అందకుండా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దనే 4వేల రూపాయలు పెన్షన్ ఏప్రిల్ నుండి అదజేస్తామని తెలిపారు. సైకో ప్రభుత్వంలో గడిచిన ఐదేళ్లలో పరిశ్రమలు రాకపోగా ఉద్యోగాల నోటిఫికేషన్లు లేకపోవడంతో యువత నష్టపోయారని తెలుగుదేశం అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వార 20లక్షల నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్న్‌షిప్ ధ్రువపత్రాలు ప్రధానం

**ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన**



విద్యార్థినీకి ధ్రువపత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః**

వెల్దుర్తి అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలోని 23 మంది ఒకేషనల్ విద్యార్థినీలకు ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన చేతుల మీదుగా ధ్రువపత్రాలను శనివారం పాఠశాల నందు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు చేయడం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు త్వరగా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, వృత్తి విద్యా కోర్సు ఉపాధ్యాయులు సౌజన్య, రాజమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ.... డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా డోన్ సబ్ డివిజన్‌లోని అన్ని పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక నిఘాతోపాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నామని డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ప్యాపిలి మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లోని వార్షిక రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నేపధ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే పరిశీలించామని, గ్రామాల్లో శాంతిభద్రతలతోపాటు దొంగతనాల నియంత్రణ కోసం రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ఎవ్వరైనా కొత్త వ్యక్తులు రాత్రి సమయంలో కనిపించిన, ఏ చిన్న సమఘటన జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అంతకుముందు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ప్యాపిలి సిఐ సుధాకర్‌రెడ్డి, ప్యాపిలి ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి, జలదుర్గం ఎస్ఐ విజయ్‌కుమార్, ఎన్.రాచర్ల ఎస్సై చంద్రమోహన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి

### పెత్తందారులను ఇంటికి పంపుదాం

# ప్రజాపాలనకు మరో అవకాశమిద్దాం

**పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**

త్వరలో జరగబోయే ఎన్నికల సమరంలో పెత్తందారులను సాగనంపి, ప్రజాపాలనకు మరోసారి అవకాశమిద్దామని పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలో 2వ రోజు స్థానిక గ్రామ వైకాపా నాయకులతో కలిసి గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ జగన్ చేపట్టిన సంక్షేమం గురించి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికలు భవిష్యత్తు అభివృద్ధి ఎంతో దోహదపడుతుందని, సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాలనలో జరగాలంటే పెత్తందారులను ఇంటికి పంపించి, ప్రజాపాలనకు మరోసారి స్వాగతం పలకాలని ప్రజలను కోరారు. మండలంలో తన తల్లి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అభివృద్ధి చేసి చూపించారని, గత పాలకులు కేవలం ఓట్ల కోసం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అందలం ఎక్కారే తప్పా, ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. కావున ప్రజలు కూడా వైయస్ఆర్ పార్టీని గెలిపించుకొని ప్రజల ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాల, గృహసారథుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పీటిసి సుంకన్న, గ్రామ వైకాపా నాయకులు మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ మాలిక్‌భాష, మండల పాపు శ్రీనివాసులు, లింగం రామయ్య, మండల వైకాపా నాయకులు చెర్లకొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామరెడ్డి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, నర్సాపురం నర్సింగ్ కృష్ణారెడ్డి, బత్తల రాముడు, సిద్దయ్య, నాయకంటి రాజు, రంగన్న, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్మను ఆశీర్వదించాలని కోరుతున్న కంగాటి రామ్మోహన్‌రెడ్డి

# అత్యధిక మెజార్టీతో మంత్రి బుగ్గన గెలుపు ఖాయం

**వైకాపా నాయకుడు రాజా మురళీకృష్ణ**



ఎన్నికల ప్రచారంలో మంత్రి బుగ్గన అభివృద్ధి గురించి వివరిస్తున్న వైకాపా నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

ప్యాపిలి మండలాన్ని మునుపెన్నడూ ఎవ్వరు, ఏ ప్రభుత్వం చేపట్టలేని విధంగా అభివృద్ధి పరిచిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ప్యాపిలి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు, వైకాపా నాయకుడు రాజా మురళీకృష్ణ అన్నారు.

శనివారం పట్టణంలోని సినిమాగేరి ప్రాంతంలోని ఇంటింటికి తిరుగుతూ బుగ్గన చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గనను త్వరలో జరగబోయే ఎన్నికలలో మూడవసారి గెలిపించుకుంటే ప్యాపిలి మండలం మరింత అభివృద్ధి పథంలో నడవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వి.శ్రీనివాసరెడ్డి, బండ సోమశేఖర్, మస్తాన్‌వలి, జింకల అంజి, పెద్దిరాజు, గజ్జెల నారాయణ, పిక్కిలి పాండు, పూజారి శీను, వడ్డె రామకృష్ణ, స్థానిక వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే మాకు ముఖ్యం

**ఎవ్వరెన్ని విమర్శలు చేసిన ఎన్నికలలో ప్రజలే వారికి బుద్ధిచెబుతారు.... మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**

డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం, నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యమని, ఎవ్వరెన్ని విమర్శలు చేసినా విమర్శలు చేసిన వారికి ప్రజలే త్వరలో జరగబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం, శ్రీరాముల దేవాలయం వీధి, కొత్తపేట, పాతపేట, టిఆర్.నగర్, ఇందిరానగర్ , అక్షరస్కూల్ తదితర ప్రాంతాలలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళ కాలంలో డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి బుగ్గన సమక్షంలో ఆయా వార్డులలోని యువకులు వైయస్ఆర్‌పార్టీలో చేరారు. అంతకుముందు వార్డులలో ప్రచారానికి వచ్చిన మంత్రి బుగ్గనకు స్థానిక మహిళలు హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, పట్టణ వైకాపా అధ్యక్షులు కురుకుందు హరి, పట్టణ యువజన అధ్యక్షులు ఆర్ఈ.రాజవర్ధన్, బీసిసెల్ అధ్యక్షులు పోస్టు ప్రసాద్, 13వ వార్డు కౌన్సిలర్ టిఈ.దినేష్‌గౌడ్, వైయస్ఆర్ రఫీ, మిట్టా రవికుమార్, పాలుట్ల రఘురాం, డిఆర్ రాజ, వడ్డె రంగస్వామి, డీలర్ సుంకన్న, వార్డు కౌన్సిలర్లు, ఆయా వార్డుల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మంత్రి బుగ్గన, వైకాపా నాయకులు

# రైతు బాంధవుడు ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**
రైతు బాంధవుడు ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అభ్యర్థించారు. శనివారం పత్తికొండ పట్టణంలోని కొండగేరి, రామకృష్ణనగర్‌లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ కోసం నిరంతరం పోరాటాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న పత్తికొండ నియోజకవర్గ సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవళ్ళి గుర్తుకు, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్‌కు హస్తం గుర్తులకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సుంకన్న, మాజీ వార్డు మెంబరు గుండు బాషా, నగర్ శాఖ కార్యదర్శి శంకర్, పులిశేఖర్, ఉరుకుంద ఆచారి, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి జగనన్న - ఎమ్మెల్యే



సమావేశంలో మెనూఫెస్టోను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**
పేదల పక్షపాతి జగనన్న వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడు పాటు పడుతానని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకుల పాడు ప్రదీప్ కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మెనూఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి ఏవైతే చేస్తామో అవే వైఎస్సార్సిపి అధినేత ప్రకటించారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అమలుకు సాధ్యం కానివిధంగా హామీలు ఇస్తూ, ప్రజలను మోసం చేసేందుకు వ స్తున్న చంద్రబాబు దొంగ బుద్ది గమనించి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం వైఎస్సార్సిపి మెనూఫెస్టోను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాసు, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, నలకదొడ్డి కృష్ణ, హోసూరు బనగాని శ్రీనివాసులు, లలిత రామచంద్ర, మార్కెట్‌యార్డు డైరెక్టర్ దేవన్న, ఎంపీటీసీ గణపతి,. చందోలి రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గోనబావిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**- ఇండియా కూటమి**
**అభ్యర్థి రమేష్ యాదవ్‌ను గెలిపించండి**

**ఆదోని, మేజర్ న్యూస్ :**
ఇండియా కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం ఆదోని మండల పరిధిలోని గోనబావి గ్రామంలో ఇంటింటికెళ్ళి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇండియా కూటమి అభ్యర్థి అయిన రమేష్ యాదవ్‌ను సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వాదించి గెలిపిస్తే ప్రజలకు సేవలు చేస్తానని ఓటర్లకు అభివాదం చేశారు.

అంతకుముందు గోనబావి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఓటర్లను కలుసుకొని హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. ఆదోని నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా ఇద్దరు వ్యక్తులే ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తూ, అభివృద్ధిని కుంటుపరుస్తున్నారని విమర్శించారు. తనను ఆశీర్వాదించి ఎన్నికల్లో గెలుపొందిస్తే పట్టణ, గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలు చేసి అధికారాన్ని చేజేక్కించుకునేందుకు ఓ వైపు వైఎస్సార్, ఏన్డీఏ కూటమి అభ్యర్థి ప్రజలకు మాయమాటలు



ఓటర్లకరు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

చెప్పేందుకు సిద్ధమయ్యారన్నారు. ప్రజలు అభ్యర్థి పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇండియా కూటమి అభ్యర్థులైనా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు, గ్రామీణ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తెదేపా నాయకుల ఇంటింటి ప్రచారం



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో శనివారం 110 బూతు మదార్‌ఖాన్ వీధులలో మైనారిటీ నాయకుడు అసార్‌వజీద్ పట్టణ అధ్యక్షుడు ఖలిలుల్లాఖాన్ ఆధ్వర్యంలో బాబు సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని, ఎంపీగా బైరెడ్డి శబరికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసార్‌పేట మైనారిటీ హుశేన్‌సాహెబ్, జఫీవుల్లా, ఫిరాజ్, మాలిక్, అల్లా బకష్, ఇదాయితుల్లా, షబ్బీర్, సులేమాన్, మోయిత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలు కొనసాగాలంఫ

# వైసీపీ పార్టీని గెలిపించుకోవాలి

**- కాటసాని శివనరసింహారెడ్డి**

**గడివేముల, మేజర్‌న్యూస్ :**
సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొని, జగనన్నను మరల ముఖ్యమంత్రిని చేసుకొని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తనయుడు కాటసాని శివనరసింహారెడ్డ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో ఆయన వైసీపీ పార్టి నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని శివనరసింహారెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 13వ తేదిన జరగునున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డికి, పార్లమెంటు అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వైసీపీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపిస్తే భవిష్యత్తు తరాలు సైతం సంతోషంగా ఉంటారని అన్నారు. ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలుచేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెసరవాయి శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, గని ఆనంద్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, గడివేముల యువనాయకులు ప్రతాప్‌రెడ్డి, హుశేన్‌బాష, దుర్వేసి క్రిష్ణారెడ్డి, హనుమంతురెడ్డి, దస్తగిరిరెడ్డి, బిలకలగూడూరు యువనాయకులు సయ్యద్, షారుఖ్‌ఖాన్, ఆర్లగడ్డ సర్వేశ్వరరెడ్డి, వైసీపీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని శివనరసింహారెడ్డి

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు - శిల్పా శ్వేతారెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని వైసీపీ అభ్యర్థిగా శిల్పాచక్రపాణిరెడ్డి కూతురు శ్వేతారెడ్డి పట్టణంలోని అమ్మవారిశాల, మదార్‌ఖాన్‌పేట, బందెల వీధులలో శనివారం వైసీపీ పచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు అందించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలంటే ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ప్రతి ఒక్కరు మే 13వ తేది జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సూర్య



# రాజకీయ ఉద్దండుల ఖిల్లా నందికొట్కూరు



అయ్యపురెడ్డి



బైరెడ్డి శేష శయనారెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ నియోజకవర్గాల్లో నందికొట్కూరు నియోజకవర్గం ఒకటి. రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గంగా గుర్తింపు పొందింది. రాజకీయ కుటుంబాలు అక్కడ రాజకీయాన్ని శాసిస్తాయి. 1952లో నియోజకవర్గం ఏర్పడింది. అప్పట్లో ప్రస్తుత శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలు కలిపి నందికొట్కూరు నియోజకవర్గంగా ఏర్పడింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సిపిఐ నందికొట్కూరులో ఖాతా తెరిచింది. ఒకే అసెంబ్లీలో రెండు ఎన్నికలు ఒకసారి జరుగగా, మరోసారి నియోజకవర్గాన్ని రెండు భాగాలుగా విభజించి ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన ఇద్దరు నంద్యాల పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందారు. ప్రారంభంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీతో హోరా హోరీగా తలపడింది. ఆ తర్వాత కాంగ్రెస్ ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య పోరు సాగింది. టీడీపీ ఆవిర్భావంతో కాంగ్రెస్, టీడీపీ ఢీ అంటే ఢీ అంటూ తలపడ్డాయి. ప్రస్తుతం టీడీపీ, వైసీపీల మధ్య రాజకీయం నడుస్తుంది. 1978లో నియోజకవర్గ పునర్విభజనలో నందికొట్కూరు, పగిడ్యాల, మిడ్తూరు, జూపాడుబంగ్లా, ఓర్వకల్లు ఉన్నాయి. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో ఓర్వకల్లు పాణ్యం నియోజకవర్గ పరిధిలోకి వెళ్ళగా ఆత్మకూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి, పాములపాడు మండలాలతో కలిపి నందికొట్కూరు, పగిడ్యాల, మిడ్తూరు, జూపాడుబంగ్లాతో నందికొట్కూరు ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా ఏర్పడింది. మొత్తం 15 పర్యాయాలు ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ అభ్యర్థులు తొమ్మిది సార్లు గెలుపొందారు. టీడీపీ అభ్యర్థులు మూడు సార్లు, ఇండిపెండెంట్ మరియు వైసీపీ అభ్యర్థులు రెండు సార్లు, సిపిఐ అభ్యర్థి ఒకసారి గెలుపొందారు. బైరెడ్డి శేషశయనారెడ్డి ఒక్కరికే మంత్రివర్గంలో అవకాశం లభించింది. నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలను అందిస్తూ వస్తుంది. 1952లో సిపిఐ అభ్యర్థి చంద్ర పుల్లారెడ్డి



నందికొట్కూరు నియోజకవర్గం

కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డిపై గెలుపొందారు. 1955లో నందికొట్కూరు నియోజకవర్గానికి ఎస్సీ రిజర్వు స్థానంగా, జనరల్ స్థానంగా ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఎస్సీ రిజర్వు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్. కొప్పుల లింగం సిపిఐ అభ్యర్థి ఎన్. తిమ్మప్పపై, జనరల్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అయ్యపురెడ్డి సిపిఐ అభ్యర్థి చంద్ర పుల్లారెడ్డిపై గెలుపొందారు. 1962లో నందికొట్కూరు, మిడ్తూరు అసెంబ్లీ స్థానాలుగా ఎన్నికలు జరిగాయి. మిడ్తూరు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి ఏరాసు అయ్యపురెడ్డి సిపిఐ అభ్యర్థి చంద్ర పుల్లారెడ్డిపై, నందికొట్కూరు అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి పి. వెంకట కృష్ణారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా రాంభూపాల్‌రెడ్డిపై గెలుపొందారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా రాంభూపాల్‌రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి ఆత్మకూరు వెంగల్‌రెడ్డిపై గెలుపొందారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థి బైరెడ్డి శేష శయనారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డిపై, 1983లో ఇండిపెండెంట్ అభ్యర్థి బైరెడ్డి శేష శయనారెడ్డి, టీడీపీ అభ్యర్థి ఇప్పల తిమ్మారెడ్డిపై, 1985లో టీడీపీ అభ్యర్థి ఇప్పల తిమ్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి బైరెడ్డి శేషశయనారెడ్డి పై, 1989లో కాంగ్రెస్ అభ్యర్థి బైరెడ్డి శేషశయనారెడ్డి టీడీపీ అభ్యర్థి ఇప్పల తిమ్మారెడ్డిపై గెలుపొందారు. 1994లో బైరెడ్డి శేషశయనారెడ్డి తనయుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాజకీయ ఆరంగేట్రం చేశారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మాండ్ర గిడ్డారెడ్డిపై ,1999లో టీడీపీ అభ్యర్థి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గౌరు వెంకటరెడ్డిపై, 2004లో కాంగ్రెస్ అభ్యర్థి గౌరు చరితారెడ్డి టీడీపీ అభ్యర్థి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిపై గెలుపొందారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో నందికొట్కూరు ఎస్సీ రిజర్వు స్థానంగా మారింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి లబ్బి వెంకటస్వామి, టీడీపీ అభ్యర్థి చిన్న బిచ్చన్నపై ,2014లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఐజయ్య టీడీపీ అభ్యర్థి లబ్బి వెంకటస్వామి, 2019లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తొగురు ఆర్థర్ టీడీపీ అభ్యర్థి బి. జయరాజ్‌పై గెలుపొందారు. 1985లో టీడీపీ అభ్యర్థి ఇప్పల తిమ్మారెడ్డి 2072 అత్యల్ప ఓట్లు , 2019లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తొగురు ఆర్థర్ అత్యధిక 40,259 ఓట్లతో గెలుపొందారు. గౌరు కుటుంబానిది నందికొట్కూరు మండలం బ్రహ్మణకొట్కూరు, ఏరాసు అయ్యపురెడ్డిది గడివేముల మండలం గడిగరేవుల, చంద్ర పుల్లారెడ్డిది వెలుగోడు, మద్దూరు సుబ్బారెడ్డి బ్రహ్మణకొట్కూరు, బైరెడ్డిది ముచ్చుమర్రి, మాండ్ర గిడ్డారెడ్డిది అల్లూరు స్వగ్రామాలు. బైరెడ్డి శేషశయనారెడ్డి మూడుసార్లు, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఏరాసు అయ్యపురెడ్డి రెండు సార్లు, ఆర్థర్, ఐజయ్య, లబ్బి వెంకటస్వామి, గౌరు చరితారెడ్డి, ఇప్పల తిమ్మారెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, చల్లా రాంభూపాల్‌రెడ్డి, పి. వెంకట కృష్ణారెడ్డి, ఎన్. కొప్పుల లింగం, చంద్ర పుల్లారెడ్డిలు ఒక్కొక్కసారి గెలుపొందారు. నందికొట్కూరుకు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జిగా మాండ్ర శివానందరెడ్డిలు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం నందికొట్కూరు నుంచి వైఎస్సార్‌సీపీ తరుపున కడప జిల్లా వాసి ధారా సుధీర్, టీడీపీ తరుపున గిత్త జయసూర్య ఇద్దరు మొదటిసారి తలపడుతున్నారు.



బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



చంద్ర పుల్లారెడ్డి



గౌరు చరితారెడ్డి

- ఒకే అసెంబ్లీ రెండు ఎన్నికలు
- మరోసారి రెండు భాగాలుగా ఎన్నికలు
- ఒకరికి మంత్రివర్గంలో అవకాశం
- ఉప ఎన్నికలు లేని నందికొట్కూరు
- ఇద్దరు లోక్‌సభకు ప్రాతినిథ్యం
- 2009 నుంచి ఎస్సీ రిజర్వు స్థానం
- మొత్తం 15 పర్యాయాలు ఎన్నికలు
- ఉమ్మడి జిల్లాలో సిపిఐ ఖాతా – ఒకసారి ఏకగ్రీవం
- మొదటి ఎమ్మెల్యే చంద్ర పుల్లారెడ్డి – ప్రస్తుతం ఆర్థర్
- అత్యధికం ఆర్థర్ – అత్యల్పం బైరెడ్డి శేష శయనారెడ్డి



ఐజయ్య



లబ్బి వెంకటస్వామి



మద్దూరు సుబ్బారెడ్డి



ఆర్థర్

# మే 14న భగీరథ జయంతి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భగీరథ జయంతిని మే 14న జరుపుకోవాలని కర్నూలు జిల్లా భగీరథ సగర ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యన్న, సగర సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సగర కుల వంశమూల పురుషుగు భగీరథ మహర్షి జయంతి వైశాఖ శుద్ధ సప్తమి మే 14వతేదీన వచ్చిందన్నారు. కావునా మే 14న ఉదయం 9గంల నుంచి 11.20గంటల వరకు జయంతిని వేడుకులు జరుపుకోవాలన్నారు. కర్నూలు జిలాలలోని సగర సోదర, సోదరీమణులు అందరూ కూడా గ్రామాల్లో, పట్టణాల్లో, వార్డులలో అన్ని చోట్ల పెద్ద ఎత్తున భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మన సగర కుల ఐక్యమత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

## – పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి



గౌరుచరితారెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి శూన్యమని పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి అన్నారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని కె.మార్కాపురం, బస్తిపాడు, పర్ల గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలకు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్పా చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం కె.మార్కాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు లక్ష్మిరెడ్డితోపాటు పలు కుటుంబాలు గౌరుచరితారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామాంజనేయులు, పాండునాయుడు, రామనాయుడు, రాజు, సురేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, శివరామిరెడ్డి, లక్ష్మన్న, ప్రతాప్‌రెడ్డి, కురువ పెద్దన్న, బందెనవాజ్, శేఖర్, మేకల శేషన్న, రామగిడ్డయ్య, మహానంది, వాకటి మాధవి, మాదేష్, సహారాబీ, ఎన్‌వి.రామక్రిష్ణ, సల్కాపురం దేవేందర్‌రెడ్డి, ఇవి.రమణ, బొల్లారం రాజేంద్రప్రసాద్‌నాయుడు, పెద్దపాడు చిన్న బీచుపల్లి, దొడ్డిపాడు మహబూబ్‌బాష, జనసేన నాయకులు బజారన్న, సలాం పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# సీతారాముల కళ్యాణోత్సవం

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** కర్నూలు పాత నగరంలోని మెయిన్‌బజార్ పేటలోని శ్రీ ఏకాంత రామాలయంలో శనివారం సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభంగా జరిగింది. సాయంత్రం గడియారం ఆసుపత్రి నుంచి రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ, సహకార్యదర్శి ప్రాణేష్, దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి దినేష్, ప్రభాకర్, చిలూరు ప్రభాకర్, చిలుకూరు నందకిషోర్, ప్రధాన అర్చకులు రామ్మూర్తి ఆచార్య, విద్యానిధి ఆచార్య, సత్యప్రియ, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఈపూరి నాగరాజు, గోవిందరాజు, గూడూరు గిరిబాబు, బజరంగ్‌దళ్ నీలి నరసింహ, తెలుగు భగీరథ, యశ్వంత్, కర్ణం రక్షిత్, సునిల్‌కుమార్, పతంగి వెంకటేశ్వర్లు, మాతృశక్తి పతంగి శిరీష్, గూడూరు రాధదేవి, నీలి సింధూర శ్రీవాణి పాల్గొన్నారు.



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం